ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

సోమవారం | 06-04- 2026 | సంపుటి: 17, సంచిక:4, | నిజామాబాద్, | పేజీలు : 8, | వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆



## ఖానాపూర్‌లో కుట్రలను ఛేదించాం

**- బీజేపీ అధికార ప్రతినిధి ఎన్‌వి.సుభాష్**

హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా కలం ప్రతినిధి) ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం బీజేపీ కైవసం చేసుకుందని, కాంగ్రెస్–, ఎంఐఎం కుట్రలను ఛేదించి కాషాయం జెండాను ఎగరవేశామని పార్టీ అధికార ప్రతినిధి ఎన్ వి.సుభాష్ పేర్కొన్నారు. అధికార కాంగ్రెస్ బెదిరింపులు, ఒత్తిళ్లు, రాజకీ య దుర్విని యోగం ఏదీ బీజేపీ ముందు పనిచేయలేద న్నారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పలు ఆరోపణలు, విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ పోరా డి గెలిచిన బీజేపీ, ఖానాపూర్‌లో కాం గ్రెస్ అహంకారానికి గట్టి చెక్ పెట్టిందన్నారు. మొన్న నిజామాబాద్‌లో కాంగ్రెస్, –ఎంఐఎం కుమ్మక్కు బహిర్గతమైందని, ఖానాపూర్‌లో కూడా అ దేతీరు మరోసారి బహిర్గతమైందన్నారు. అవకతవకలు, ప్రలోభాలు, ఒత్తిళ్ల మధ్య కూడా బీజేపీ వెనక్కి తగ్గలేదని, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు నాయకత్వంలో కీలక విజయా న్ని సాధించామని సంతోషం వ్యక్తంచేశారు. ప్రజల మద్దతే బీజేపీకి అసలై న శక్తి అని మరోసారి రుజువైందని, ప్రజల నమ్మకంతో ముందుకు వెళుతున్న పార్టీకి ఇది మరో మైలురా యని పేర్కొన్నారు. ఖానాపూర్ నుం చి ప్రారంభమైన మార్పు తెలంగాణ అంతటా కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# బాసరకు 225 కోట్లు




**-9 అంతస్తుల రాజగోపురం... ఈశాన్యన కోనేరు...**
**-మూడు రెట్లు పెరగనున్న దేవాలయ విస్తీర్ణం....**
**-రూ.225 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునఃనిర్మాణం**
**-శృంగేరి పీఠాధిపతుల అనుమతితో పనులు...**

హైదరాబాద్, ఏప్రిల్ 5 (ప్రజాకలం) : దక్షిణ భారతదేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభాస్యాలకు ఆలవాలమైన క్షేత్రం పునః నిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేయనున్నారు. దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట.. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహా లక్ష్మి, మహా కాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్టించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది.

**అక్షరాభ్యాసాలతో :** జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపో వడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించారు. సంప్రదా యాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు...

శృంగేరి పీఠాధిపతుల అనుమతితో....

బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు..

తరువాయి 2వ పేజీలో...




## తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలి

- తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుంది
- సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదు న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది
- తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్-XX భవన నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసిన
- సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

రాజేంద్రనగర్ , శంషాబాద్, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్–II భవన నిర్మాణా పనులకుహా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసారు.హా హాజరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి,జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ,జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్‌హా అపరేష్ కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొన్నారు. హైకోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శన ను తిలకించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఇక్కడ రానున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని అన్నారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుంది.

తరువాయి 2వ పేజీలో...



**జగ్జీవన్ రామ్ సేవలు**


# స్ఫూర్తిదాయకం

**-మాజీ మంత్రి మల్లారెడ్డి**

కంటోన్మెంట్, ఏప్రిల్ 5:ప్రజా కలంప్రతినిధి

భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను పురస్కరించుకుని కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని బొలంరాయిలో ఘన నివాళులర్పించారు. స్థానిక నేత దేవేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి హాజరై,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక సమానత్వం కోసం జగ్జీవన్ రామ్ సాగించిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రారంభమై, సుదీర్ఘకాలం పాటు దేశ సేవలో నిమగ్నమైన ఆయన జీవితం నేటి తరం నాయకులకు, యువతకు స్ఫూర్తిగా దాయకం అని పేర్కొన్నారు. అణగారిన ప్రజల హక్కుల కోసం ఆయన పడ్డ తపనను గుర్తుచేసుకుంటూ, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నేత టీ ఎన్ శ్రీనివాస్, నగేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలం కౌంటర్



## దేశానికి బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు**

మల్కాజిగిరి,ఏప్రిల్05 ( ప్రజా కలం ప్రతినిధి)

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ లో బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రావ్ రాజకీయంగా మంత్రిగా కొనసాగుతూ ఎన్నో సేవలను అందించాలని వారి సేవలను గుర్తు చేశారు.నేటితరం వారిని ఆదర్శంగా తీసుకుని ముందు కు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,శంకర్,సతీష్ కుమార్,వైనాల ప్రవీణ్, రామచందర్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,శ్రీరామ్ యాదవ్,పి వి సత్యనారాయణ,పరమేశ్, ఇస్త్రారీ, శంకర్,బాల్ రాజ్ యాదవ్,ఆశా,తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల జోలికొస్తే

# తాట తీస్తాం

**- విచారణకు మేం సిద్ధం.. మరి మీరు సిద్ధమా?**
**- లిథియం, సోలార్ ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని కవిత డిమాండ్**
**- సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశంలో ఐదు కీలక తీర్మానాలు**

హైదరాబాద్, ఏప్రిల్ 5:ప్రజా కలం ప్రతినిధి

సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలుస్తోందని, అవినీతి అక్రమాలతో సంస్థను నాశనం చేస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణి కార్మికుల నియామకాలపై విచారణ జరుపుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలపై ఆమె నిప్పులు చెరిగారు.

అవినీతిపై విచారణకు సిద్ధమా?

సింగరేణిలో కార్మికుల నియామకాలపై కాదు.. మీ ప్రభుత్వం చేస్తున్న అవినీతిపై ఎంక్వైరీకి సిద్ధమా?అని కవిత సవాల్ విసిరారు. రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకున్న రూ. 11 వేల కోట్ల సోలార్ ఒప్పందంలో భారీ అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మార్కెట్ ధర కంటే మూడు రెట్లు అధికంగా వెచ్చించేలా అగ్రిమెంట్ ఎందుకు చేసుకున్నారని ప్రశ్నించారు.ఇక కేవలం రూ. 27 లక్షల ఆదాయం కూడా లేని అల్ట్ మిన్ అనే చిన్న సంస్థతో రూ. 2250 కోట్ల లిథియం రిఫైనరీ ఒప్పందం చేసుకోవడం వెనుక ఉన్న బడా బాబులు ఎవరని ఆమె నిలదీశారు. దీనిపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నైనీ బ్లాక్ కోపం కార్మికులపైనా?


నైనీ కోల్ బ్లాక్ అవినీతిని బయటపెట్టినందుకే భట్టి విక్రమార్క కార్మికులపై కక్ష గట్టారని కవిత ఆరోపించారు. గత ప్రభుత్వం మానవీయ కోణంలో 20 వేల మందికి ఉద్యోగాలిస్తే, ఇప్పుడు విచారణ పేరుతో వారిని వేధించడం సరికాదన్నారు. ప్రభుత్వం సింగరేణికి రూ. 47 వేల కోట్ల బకాయిలు పడిందని, ఆ డబ్బులు చెల్లించలేక సంస్థను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేస్తున్నారని విమర్శించారు. డీజిల్ కుంభకోణం, అదనపు ఛార్జీల వసూళ్లలో వైఫల్యం వల్ల సంస్థకు వేల కోట్ల నష్టం వాటిల్లిందని కాగ్ నివేదికలే చెబుతున్నాయని ఆమె గుర్తు చేశారు.

సమావేశంలో కీలక తీర్మానాలు:

ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశం ఐదు తీర్మానాలను ఆమోదించింది. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ నల్ల చట్టాలను రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని,పెండింగ్ కేసుల పరిష్కారానికి మానవతా దృక్పథంతో మెడికల్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని,అలియాస్ పేర్ల సమస్యను రాజకీయ చిత్తశుద్ధితో పరిష్కరించాలని,అల్ట్ మిన్ కంపెనీతో చేసుకున్న రూ. 2250 కోట్ల ఒప్పందంపై శ్వేతపత్రం విడుదల చేయాలని,నైనీ, తాడిచర్ల వంటి కొత్త గనులను సింగరేణి సంస్థే నేరుగా ఆపరేట్ చేయాలని తీర్మానం చేశారు.

మరో ఉద్యమానికి సిద్ధం– కవిత

సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం, సంస్థ రక్షణ కోసం అవసరమైతే మరో ఉద్యమానికి సిద్ధమని కవిత హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే తామే నేరుగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి బొగ్గు బాయి బాట పడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేత ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ ప్రతినిధులు పాల్గొన్నారు.



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్05: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

# క్షుద్ర పూజల కలకలం

**--మంత్రగాళ్ల ముఠా అరెస్ట్**

మండలంలోని గంగారం సమీపం లోని మానేరు వాగు ఒడ్డున క్షుద్ర పూజలు నిర్వహిస్తున్న మంత్రగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. మనుషుల నమ్మకాలను ఆసరాగా చేసుకుని కొందరు మంత్రగాళ్లు పట్టపగలే క్షుద్ర పూజలకు తెరలేపారు.అయితే పోలీసులు సకాలంలో స్పందించి ఈ ముఠా గుట్టురట్టు చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం సమీపంలోని మానేరు వాగు ఒడ్డున ఈ ఘటన చోటుచేసుకుం ది.నిర్మానుష్యంగా ఉన్న వాగు ఒడ్డును అడ్డాగా చేసుకున్న కొందరు మంత్రగాళ్లు,వింత బొమ్మలు, నిమ్మకాయలు, తాయ త్తులతో మంత్ర తంత్రాలు నిర్వహిస్తు న్నారు. పట్టపగలే ఈ భయానక దృశ్యాలను చూసిన స్థానికులు భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన కాల్వ శ్రీరాంపూర్ పోలీ సులు అక్కడ మెరుపు దాడి చేశారు.పూజలు నిర్వహిస్తున్న మంత్రగాళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఘటనా స్థలంలో క్షుద్ర పూజలకు ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంఘటన స్థలంలో పట్టుబడ్డ నిందితులు పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన మోటం సమ్మయ్య,రేవెల్లి సంపత్, లాగా గుర్తించారు.మూఢనమ్మకాల పేరుతో ప్రజలను భయపెడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# బాసరకు 225 కోట్లు



మొదటి పేజీ తరువాయి...

వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు.

విశాలంగా.. సౌకర్యంగా....

భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు...

శిలా నిర్మాణాలు... ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో (ఫీడింగ్ రూమ్, ఫుడ్ స్టాల్స్, టాయిలెట్స్ తదితరాలతో) 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంట శాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు... తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు..

పుష్కరాలకు వచ్చే వారికి....

గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్టనున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు....

# తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలి



మొదటి పేజీ తరువాయి...

మనం సిద్ధాంతం నుండి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుంది," అని ఆయన అన్నారు.హొఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. "నేర్చుకోవడం మానేసిన న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆపేస్తుంది. నేను దేశవ్యాప్తంగా దీనిని చూశాను మరియు ఈ సంప్రదాయాన్ని బలంగా, దృఢంగా సమర్థిస్తున్నాను," అని ఆయన అన్నారు. మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. "సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదు. అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది. చక్కగా భద్రపరచబడిన మరియు అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయి. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వడం చూసి నేను సంతోషిస్తున్నాను," అని ఆయన అన్నారు."ఆ చిత్తశుద్ధి, గంభీరత ప్రణాళికలోని మరో అంశంలో కూడా కనిపిస్తున్నాయి. సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారు. తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం, అది ఉన్న భూమిని గౌరవించాలి," అని సీజేఐ అన్నారు. కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుంది. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్-× పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, జోన్-×× ఒక న్యాయస్థానం అంత ముఖ్యమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే 'న్యాయ దేవాలయం'గా కొత్త హైకోర్టు నిలుస్తుందనిహొ అన్నారు. సామాన్య పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని, అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు. రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు.హొ తెలంగాణలో ప్రజా ?ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జోన్-× పనులు శరవేగంగా సాగుతున్నాయని, నేడు శంకుస్థాపన చేసిన జోన్-×× నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు.హొన్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రిహొ పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచే ఈ అద్భుత కట్టడం, భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రిహొ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ జి కర్ణన్, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఆర్డీవో రాజేంద్రనగర్ వెంకట్ రెడ్డి తహసిల్దార్ రాములు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ సేవలు చిరస్మరణీయం

## - సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 05( ప్రజాకలం) బాబు జాగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరనీయం అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. బార్ అసోసియేషన్ మరియు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి కార్యక్రమంతో పాటు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

జగ్జీవన్ ఫోటోకి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పుల కోసం అనేక చట్టాల్ని రూపొందించారని కొనియాడారు. కార్మికుల పక్షాన కూడా చట్ట సభల వేదికగా పోరాడిన బాబు జగ్జీవన్ ఈనాటి యువతకి ఆదర్శనీయం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి దయ్యా రాజారాం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నరసయ్య, సాంస్కృతిక కార్యదర్శి




కాజీపేట ప్రవంతి, కోశాధికారి శంకర్, సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య, కంతి మోహన్ రెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి , రాంపల్లి జగన్ ,జెడి సుధాకర్, తలారి రాజశేఖర్, కోలా అశోక్, బాస రాములు, బత్తుల నవీన్ తదితరులు ఉన్నారు.

# ఎండపల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## -బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన నాయకులు



ఎండపల్లి, ఏప్రిల్ 05 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో భారత మాజీ ఉప ప్రధాని, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం రోజున ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజలు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సమాజంలో సమానత్వం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని కొనియాడారు. కుల వివక్ష కు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం దేశాభివృద్ధి లో ఆయన అందించిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి సర్పంచ్ కాందికట్ల అమృత--రాజేష్, బెడ్డల ప్రవీణ్, బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు, విజయ్, లక్ష్మి కొమురయ్య అధ్యక్షులు మంతెన లక్ష్మణ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ చెన్న కుమారస్వామి దేవి రవీందర్, వడ్కాపురం అశోక్, దూడ భూమయ్య, బెంబడి నరేష్, గజ్జెల రాజేష్, మహేష్, అనిల్, శంకర్, చిరంజీవి, అనిల్, జితేందర్, కార్తీక్, నారాయణ, రాజేష్, సంతోష్, ప్రశాంత్, వార్డు సభ్యులు వెంకటస్వామి ఏఎల్ఎం శ్రీనివాస్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలి - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు,తో కలిసి పాల్గొన్నారు.బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్,ఉన్నత జిల్లా అధికారులు,వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు.చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని,29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని,స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు.అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,..జీవితాన్ని దేశానికి అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అదనపు కలెక్టర్ కొనియాడారు.చిన్న తనం నుంచే అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారని,అతి చిన్న వయస్సులో కేంద్ర మంత్రిగా పని చేశారని తెలిపారు.స్వాతంత్ర్య పోరాటంలో పెద్ద ఎత్తున పాల్గొని జైళ్ళు జీవితాన్ని గడిపారని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని,అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని,రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా,సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,రాజకీయ రంగంలో,సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు.చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించారని,30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రిగా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడారు.1971 యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రి గా పని చేశారని తెలిపారు.మన రాజ్యాంగం కల్పించిన అవకాశం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించారని,అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు.రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు.జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని,కాలం,ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని,వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అంతకు ముందు వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఎం.రవీందర్,వివిధ ఎస్సీ సంఘాల నాయకులు అంబాల రాజేందర్,బొంకూరి కైలాసం,ప్రతినిధులు,ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

## -రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ

పెద్దపల్లి,ఏప్రిల్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

గర్భిణీలకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ కమిషనరేట్ పరిధిలో పీసీఎన్డీటీ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, గర్భంలో ఉన్న శిశువు లింగ నిర్ధారణ లేదా లింగ ఎంపిక వంటి చట్టవిరుద్ధ పనులను అరికట్టేందుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాల్లోని అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు తప్పనిసరిగా




చట్టబద్ధమైన నమోదు ద్వారానే నిర్వహించాలని సూచించారు.ఈ చట్టాన్ని ఉల్లంఘించి మొదటిసారి నేరానికి పాల్పడితే మూడేళ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తారని,నేరం పునరావృతమైతే ఐదేళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.50 వేల వరకు లేదా అంతకంటే ఎక్కువ జరిమానా విధిస్తారని వివరించారు. నిబంధనలు అతిక్రమించే వైద్యులు,సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకోవడమే కాకుండా,వారి వైద్య అనుమతి పత్రాలను సస్పెండ్ చేయడం లేదా పూర్తిగా రద్దు చేయడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.

# సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం

## -అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్

## మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక..

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజాకలం) మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, కార్యదర్శి ఆగ సురేష్ లు తెలిపారు.



ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా తోట ప్రసాద్, కార్యదర్శి గా ఆగ సురేష్, ఉపాధ్యక్షుడిగా నాగుల జైపాల్, క్యాషియర్ గా ఉసికేల లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా తోట శివ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొనికేల నవీన్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్, సిర్ప నవీన్, షేర్ వేణు, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ శిరీష నవీన్ లను సన్మానించిన మున్నూరు కాపు లు..

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 04 (ప్రజా కలం) 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గా గెలుపొందిన దొనికేల శిరీష నవీన్ లను



మున్నూరు కాపు దుబ్బవాడ సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో శాలువ, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మున్నూరు కాపు ల సంక్షేమం కోసం కృషి చేస్తామని కౌన్సిలర్ శిరీష నవీన్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట ప్రసాద్, ఉపాధ్యక్షుడు జైపాల్, కార్యదర్శి ఆగ సురేష్, క్యాషియర్ ఉసికేల లక్ష్మణ్, తోట శివ కుమార్, దోమకొండ రమేష్, జంగిటి గంగాధర్, అరిగేలా భూమయ్య, శివన్నోళ్ల రాజు, గోల్కొండ నాగరాజు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, నునుగొండ చంద్ర మోహన్, గుర్రాల కిషన్, గందే వేణు గోపాల్, విజయ్, దొమ్మటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల్ ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా కలం)

స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త మరియు



సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగ్జీవన్ రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అనిహొ విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ గారు భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



## బాబు జగ్జీవన్ రావు నివాళి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా కలం) సామాజిక సమానత్వం, న్యాయం, సమాన అవకాశాల కోసం బాబు జగ్జీవన్



రామ్ చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని మండలంలోని వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి అన్నారు. బాబు జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. గూడూరు తిరుపతి మాజీ చెరువు చేర్మెన్ నూతుల రాజారెడ్డి. హరీశ్, నాగిరెడ్డి, ప్రకాశ్,సురేశ్, మారుతీ, అంజయ్య, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి ఇంటికి తిరిగి రానందున పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

### -కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్ఐ ఉదయ్ కుమార్

ఎండపల్లి, వెల్గటూర్ ఏప్రిల్ 05 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి



లక్ష్మీకాంతం తండ్రి నారాయణ వయస్సు (60) సంవత్సరాలు కులం గోల్డ్ స్మిత్ అను అతడు శనివారం రోజున ఉదయం 07:00 సమయం లో ఇంటి నుండి బయటకు వెళ్ళినాడు అని ఆ తర్వాత ఇంటికి తిరిగి రాలేదని దాంతో అతని కోసం కుటుంబసభ్యులు బంధువులు చుట్టుపక్కల వెతికిన అతని ఆచూకీ దొరకలేదని అతని కొడుకు తిప్పర్తి సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది. అట్టి వ్యక్తి ఆచూకీ ఎవరికైనా లభించినచో ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. వెల్గటూర్ ఎస్సై సెల్ నంబర్ 8712656827, ధర్మపురి సీఐ సెల్ నెంబర్ 8712656817, ఈ వ్యక్తి ఆచూకీ లభించిన క్రింది నెంబర్లను సంప్రదించగలరని వెలగటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు

### -దూడ కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బుగ్గారం ఎస్ఐ జి సతీష్

ఎండపల్లి, బుగ్గారం ఏప్రిల్ 05 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం బుగ్గారం మండల కేంద్రానికి చెందిన దూడ కిరణ్ గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నటువంటి వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిని కులం పేరుతో దూషణ చేయడం, అతని మీద దాడి చేసిన సంఘ టనపై బుగ్గారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయబడింది. ఈ కేసులో నిందితులు 1) నగునూరి రాజశేఖర్ 2) మట్టి అమర్నాథ్ 3) గర్వందుల రోహన్ గా గుర్తించ బడినారు. రాజశేఖర్ కి సంబంధించిన ఫ్లెక్సీ దూడ కిరణ్ తీసివేసినాడు అనే కారణం తో రాజశేఖర్ దానిని మనసులో పెట్టుకొని తన మిత్రుల తో కలిసి దాడి చేసినాడు. ఈ సంఘటనపై భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ సంబంధిత సెక్షన్లు ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. ఇలాంటి కులదూషణలు, దాడులు, శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యల పై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని ప్రజలకు బుగ్గారం ఎస్సై జి సతీష్ తెలిపారు.

## అక్రమశిక రవాణా చేస్తున్నట్రాక్టర్ పట్టివేత

కరీంనగర్ ప్రతినిధి ఏప్రిల్ 0 5 (ప్రజా కలం)

ఆదివారం పోలీసులు గ్రా మాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామా నికి చెందిన ఎల్లవేణి శ్రీధర్ అక్రమంగా ఇసుకను మా నేరువాగు నుండి తన ట్రా క్టర్ లో నింపుకొని కరీంనగర్ వైపు రవాణా చేస్తుండగా బొమ్మకల్ లోని ఫ్లైఓవర్ బ్రి డ్జి వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్లు సీజ్ చేసి నిందితు డుపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపినట్లు సీఐ నిరం జన్ రెడ్డి తెలిపారు. ఎవరై నా ఇంతకముందు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడి మరల అక్రమ ఇసుక రవా ణా చేస్తూ పట్టుబడినట్ల యితే వారిపై సస్పెక్ట్ షీట్లు తెరుస్తామని అట్టి ట్రాక్టర్లను కాన్ఫిస్కెట్ గురించి ఎమ్మా ర్వో కి అప్ప చెబుతామని క రీంనగర్ రూరల్ సీఐ ఏ ని రంజన్ రెడ్డి తెలిపారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి



కాల్వశ్రీరాంపూర్,ఏప్రిల్ 05:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రజా ప్రతినిధులు,అంబేద్కర్ సంఘ నాయకులు,వివిధ పార్టీల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ..అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్తని బాబు జగ్జీవన్‌రామ్‌ను కొనియాడారు. ఆయన ఆశయ సాధన దిశగానే ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగ్జీవన్‌రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా,ఉప ప్రధానిగా సేవలు అందించాలని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,మాజి జెడ్పిటిసిలు లంక సదయ్య,వంగల తిరుపతిరెడ్డి,సర్పంచులు తుల మనోహర్ రావు,బంగారి రమేష్,మాజీ సర్పంచ్ లు ఓరుగంటి కొమురయ్య,మాదాసు సతీష్,ఆడేపు శ్రీదేవి – రాజు,ఉపసర్పంచ్ గోలి సుధాకర్,అంబేద్కర్ సంఘ నాయకులు పాల రాజేశం,దంతనపల్లి ధర్మయ్య,బోయిని సదయ్య,తాండ్ర రాజేష్,చిలుముల రాజేష్,తాండ్ర అనిల్,సాంస్కృతిక కళాబృందం,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఏప్రిల్ 05:

భద్రాచలం పట్టణంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, 'బాబుజీ'గా సుపరిచితులైన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు భద్రాచలం సర్పంచ్ పూనేం కృష్ణదొర కలిసి బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ: "దేశాభివృద్ధిలో, ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి బాబు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలు అజరామరం. స్వాతంత్ర్య సమరయోధునిగా, రాజ్యాంగ పరిషత్ సభ్యునిగా ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. దేశానికి రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో 1971 పాకిస్థాన్ యుద్ధంలో భారత్ సాధించిన విజయంలో ఆయన పాత్ర కీలకమైనది. అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా 'హరిత విప్లవం' ద్వారా దేశాన్ని ఆహార నిల్వల్లో స్వయం సమృద్ధి సాధించేలా చేసిన గొప్ప దార్శనికుడు ఆయన. సుదీర్ఘ కాలం పార్లమెంటు సభ్యునిగా ఉండి, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన బాబుజీ.. సామాజిక సమానత్వం కోసం నిరంతరం పోరాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలి" అని పిలుపునిచ్చారు. సర్పంచ్ పూనెం కృష్ణదొర మాట్లాడుతూ.. బాబుజీ జీవితం నేటి తరం యువతకు ఒక గొప్ప పాఠమని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, కార్యదర్శి సున్నం రమేష్ , బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోటా దేవదానం, టిఎస్ జీవో మాజీ అధ్యక్షులు చల్లగుండ్ల నాగేశ్వరరావు, భగవాన్ స్వీట్స్ అధినేత జి ఎస్ శంకర్రావు, డాక్టర్ భాను ప్రసాద్, మాదిగ జేఏసీ నాయకులు డాక్టర్ ఆర్ నారాయణ, అరికెల్ల తిరుపతిరావు,గురజాల వెంకటేశ్వర్లు,ఈటే రాజేశ్వరరావు, భీమపాక పెదరాజు, ముద్దా పిచ్చయ్య, కోట కిషోర్ మహారాజ్, పొడుతూరి ప్రేమ్ సాయి,కొత్తపల్లి కృష్ణార్జునరావు, పేరాల నాగరాజు, నడిపింటి మధుమహరాజ్, ఏర్పుల వెంకన్న,బాసిపోగు శ్రీనివాస్,బొక్క రాంబాబు, తోకల దుర్గాప్రసాద్, విస్సంపల్లి ముత్యం, పూస సాయి బాబా, కొప్పుల శేఖర్, మోదుగు ప్రకాష్,నంద్రు రాజు, మురికిపూడి వీర్రాజు, కొప్పుల వెంకన్న, బొరగల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం అలుపెరుగనిపోరాటం చేసిన మహానుభావుడు బాబు జగజ్జీవన్ రామ్

### భద్రాచలం సర్పంచ్ పూనెం. కృష్ణ దొర..



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం, ఏప్రియల్ 05:

భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నత కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగజ్జివన్ రామ్ అనీ భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ దొర అన్నారు. భద్రాచలం స్థానిక కోర్రాజులగుట్ట కాలనీ, బాబు జగ్జీవన్ రామ్ ప్రాంగణంలో బాపూజీ 119 వ జయంతి కార్యక్రమాన్ని షెడ్యూల్ కులాల జేఏసీ ఫౌండర్ అవులూరి సత్యనారాయణ, న్యాయవాది ఆధ్వర్యంలోకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అలవాల రాజా పెరియార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూడం కృష్ణ దొర, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతరాల రవికుమార్, ప్రముఖ న్యాయవాది అవులూరి సత్యనారాయణ, పలువురు భారతదేశ మొదటి ఉప ప్రధాని మాట్లాడుతూ,ఉప ప్రధాని బాబు జగ్గజీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ చేసి అనంతరం పిల్లలకు బిస్కెట్ లు పంచి,భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనం కృష్ణ దొర, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిర్యాల రవికుమార్, షెడ్యూల్ కులాలు జెఎసి నాయకులు ప్రముఖ న్యాయవాది అవులూరిసత్యనారాయణ,చల్లా శివ కృష్ణ, న్యాయవాది,బీ ఎస్పీ సీనియర్ నాయుకులు అర్ధా వెంకటేశ్వర్లు,గడ్డం సుధాకర్, ఏవి రావు, అల్లాడి పౌల్ రాజ్,ప్రముఖ హేతువాది డాక్టర్ భాను ప్రసాద్, , వార్డ్ నెంబర్ కారం దుర్గారావు, బేడ బుడగ జంగం యూత్ వీరేష్ లింగం, భాస్కర్, ముత్యాలు, నరసింహ, సమ్మయ్య, వీరస్వామి, రమేష్, చిరంజీవి తదితరులు లు మాట్లాడుతూ దళిత వర్గాల నుంచి వచ్చి, గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలో ముందుండి పోరాడి, స్వతంత్ర భారతంలో సామాజిక న్యాయం కోసం జీవితాంతం కృషి చేసిన అపర దళిత నాయకుడు ఆయనే అని గుర్తు చేశారు. స్వతంత్ర ఉద్యమంలో 1931లో కాంగ్రెస్‌లో చేరి, సివిల్ డిస్ఒబీడియన్స్ మూవ్‌మెంట్, సాల్ట్ సత్యాగ్రహం, క్విట్ ఇండియా మూవ్‌మెంట్‌లో చురుకుగా పాల్గొన్నారనీ,రెండుసార్లు జైలుకు వెళ్లారనీ,1935లో ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపించి దళితులను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగం చేశారనీ. గ్రామీణ కార్మికుల కోసం ఖేతీహార్ మజ్దూర్ సభ కూడా స్థాపించారనీ, దళితుల గొంతుకను జాతీయ ఉద్యమంలో బలంగా వినిపించారనీ అన్నారు.రాజ్యాంగ సభలో 1946లో బీహార్ నుంచి కాన్స్టిట్యువెంట్ అసెంబ్లీ సభ్యుడిగా ఎన్నికయ్యారనీ. అస్పృశ్యత నిషేధం (ఆర్టికల్ 17), ఎస్సీ /ఎస్టీ రిజర్వేషన్లు, సామాజిక న్యాయం వంటి కీలక నిబంధనలకు బలమైన మద్దతు ఇచ్చారనీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారితో కలిసి అణగారిన వర్గాల హక్కులను రాజ్యాంగంలో శాశ్వతంగా నిలిపారాని తెలిపారు. రాజకీయాల్లో 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో లేబర్ మంత్రి (అప్పటి యువ మంత్రి -- వయసు 38 ఏళ్లు మాత్రమే, ఏకైక దళిత మంత్రి). స్వాతంత్ర్యం తర్వాత దాదాపు 30 ఏళ్లు యూనియన్ మంత్రిగా రికార్డు సృష్టించారనీ,లేబర్ శాఖ మంత్రి గా, రైల్వే శాఖ మంత్రి గా, కమ్యూనికేషన్స్ మంత్రి గా, అగ్రికల్చర్ మంత్రి గా, డిఫెన్స్ మంత్రిత్వ శాఖలు నిర్వహించారాని పేర్కొన్నారు. 1971 ఇండో-పాక్ యుద్ధంలో డిఫెన్స్ మంత్రిగా కీలక పాత్ర పోషించి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి దోహదపడ్డారనీ. 1977-79లో జనతా పార్టీ ప్రభుత్వంలో డెప్యూటీ ప్రైమ్ మినిస్టర్ గా పనిచేశారనీ అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ గారు దళితులకు రెండు కళ్లలాంటి వ్యక్తి అని,గాంధీ మార్గంలో హిందూ సమాజంలోనే సంస్కరణలు చేపట్టి, అంబేద్కర్ గారి ఆలోచనలతో సామాజిక న్యాయం కోసం పోరాడారాని,ఆయన జీవితం ప్రతి దళిత యువకుడికి, ప్రతి భారతీయుడికి స్ఫూర్తి అని కొనియాడారు.సామాజిక న్యాయం, సమానత్వం, దళిత ఉద్ధరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బేడ బుడగ కులస్తులకు ప్రభుత్వపరంగా అందాల్సిన ప్రతి ఒక్క హక్కును అందిస్తామని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం యువకులు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సూరారం గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

### -శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, ఏప్రిల్ 05 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం సూరారం గ్రామంలో ఆదివారం రోజున శ్రీ గణేష్ యూత్ అసోసియేషన్




ఆధ్వర్యం లో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కె గణేశ్, సిహెచ్ శ్రవణ్ కుమార్, కె శేఖర్, కె సాగర్, బి సంతోష్ బి రాకేష్, కె వంశీ, కె సృజన్, సిహెచ్ ఆనంద్, ఎం సాగర్, డీ పవన్, డీ ప్రణయ్, టీ రామ్ చరణ్, సిహెచ్ రమేష్, ఎం సాగర్ సిహెచ్ శ్రవణ్, యూ విష్ణు, ఓ రాకేష్, ఎస్ మని దీపక్, జే విష్ణు వర్ధన్, జే సజాన్, యూ వేణు మాధవ్, ఆర్ వెంక టేష్, ఆర్ పవన్ కుమార్, ఓ రాహుల్, ఎస్ సాయి, సిహెచ్ భాస్కర్, టీ నరేష్, భూషణం, వెంకటేశం, అదీ నారాయణ రెడ్డి, గ్రామ ప్రజలు, బాట సారులు, శ్రీ గణేష్ యూత్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన పోలీసులు

### -వారి వద్ద నుండి 3050 రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిన ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్

ఎండపల్లి ధర్మారం ఏప్రిల్ 05 : ( ప్రజా కలం ప్రతినిధి )



ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లోని బి ఎస్ ఎన్ ఎల్ టవర్ పక్కన గల ఖాళీ స్థలం లో ధర్మారం గ్రామానికి చెందిన 7 గురు వ్యక్తులు పేకాట ఆడుతుండ గా వారిని పట్టుకున్న పోలీసులు వారి వద్ద నుండి 3050/- రూపాయలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని. ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్నటీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు.

ఖమ్మం ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్ )

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లో గల స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ ప్రాంగణంలో వారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా డీసీపీ శ్రీ బొజ్జ రామానుజన్, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పాల్గొని నివాళులర్పిచ్చి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దళిత బహుజనుల బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో



సంస్కరణలు ప్రవేశపెట్టిన మహా వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వారు భారత దేశ ఉప ప్రధానిగా న్యాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో కొత్త సంస్కరణలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు సుదీర్ఘ కాలం రాజకీయాల్లో పదవులును అవరోధించిన మహానుభావుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ని వారి యొక్క సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారి యొక్క ఆశయాలను దళిత బహుజన వర్గాలు ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ నగర అధ్యక్ష కార్యదర్శులు కుక్కల రామకృష్ణ ఆర్కే పైడిముక్కల విజయ్ జంగం నగేష్ కుమార్ కాంపాటి ఉపేందర్ కాంపాటి సాయి కొండపల్లి మధు కురసం సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జయంతి

### అణగారినల ఆశాజ్యోతికి ఘన నివాళులు, గుండా ఉపేందర్ రెడ్డి.

పాలేరు ఏప్రిల్ 05( ప్రజా కలం న్యూస్ )


కూసుమంచి మండల కేంద్రంలోని ఆదివారం గ్రామ పంచాయతీలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి (సమతా దివస్) సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించారు. గుండా ఉపేందర్ రెడ్డి ప్రస్తావించినట్లు, అట్టడగు, వెనక్బడిన రాష్ట్రం నుంచి వచ్చి అణగారిన వర్గాల కోసం, సమానత్వం కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, కేంద్ర మంత్రి వర్యుడిగా, భారత మాజీ ఉపప్రధానిగా దేశ ప్రజలకు వివిధ హోదాల్లో సేవలందించారు. దేశాభివృద్ధి, సామాజిక సమానత్వం కోసం వారి కృషి ఎన్నటికీ మరువలేనిదని, వారి ఆశయాల కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. వార్డు సభ్యులు చెరుకుపల్లి వీరయ్య, గ్రామ పెద్దలు గుండా భూపాల్ రెడ్డి, కొండా మహిపాల్, బి. నరేష్, దార శేఖర్, గుండా లింగా రెడ్డి, మహేందర్ తదితరులు బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించారు.



## భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించిన నా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్నం.

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్ )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మునగలేటి వీరస్వామి దళితరత్న బహుజన కులాల గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాయల శ్రీనివాస్ దళితరత్న ఏర్పాటు చేసినటువంటి జయంతి వేడుకలకు తెలంగాణ మాదిగ హక్కుల




దండోరా టీఎంహెచ్డీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న పాల్గొని మాట్లాడుతూ భారతదేశ ఉప ప్రధాని తొలి కార్మిక శాఖ కేంద్ర రవాణా కమ్యూనికేషన్ మంత్రిగా కేంద్ర కార్మిక ఉపాధి పునరావాసం మంత్రిగా కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,ఎన్నో పదవులను అలంకరించి దళిత బహుజన వర్గాలకు ఆదర్శంగా నిలిచినటువంటి వ్యక్తి వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరుతున్నాం, ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి కిరణ్ అధ్యక్షులు రవి నాయక్ బహుజన నాయకులు ఏటాకుల కాంతారావు తాండ్ర నాగరాజు రామకృష్ణ మాచర్ల విజయకుమార్ ఎర్ర రమేష్ భాష పొంగు రవి కాశి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి..

### -డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, జిల్లా కలెక్టర్, పలు ఎమ్మెల్యేలు.

ఖమ్మం, ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్ )

బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని, ఆ మహనీయుని స్ఫూర్తితోనే మన ప్రభుత్వం ప్రజా రంజక పాలన అందిస్తోందని డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఖమ్మం నగరంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజాస్వామ్య పునాదులను బలోపేతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ పాత్ర చిరస్మరణీయమని అన్నారు. కేంద్ర మంత్రిగా ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ఈనాటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. రక్షణ శాఖ మంత్రిగా గాని, ఇతర ఏ శాఖ బాధ్యతలు చేపట్టినా, ఆ శాఖకు సరికొత్త ఔన్నత్యాన్ని తీసుకువచ్చిన గొప్ప పరిపాలనాదక్షుడు ఆయనని డిప్యూటీ సీఎం ప్రశంసించారు. సామాజిక మార్పు కోసం అవిరళ కృషి, ?దేశంలో సామాజిక సమానత్వం, మార్పు కోసం జగ్జీవన్ రామ్ అనేక పోరాటాలు చేశారని, దేశ భవిష్యత్తుకు ఆయనో దిక్సూచిలా నిలిచారని డిప్యూటీ సీఎం తెలిపారు. అత్యంత పేదరికం, వెనుకబాటుతనం నుంచి వచ్చినప్పటికీ, తన కృషితో దేశంలోనే అత్యున్నత స్థానాలకు ఎదిగారని, అధికారాన్ని అనుభవించడానికి కాకుండా, దేశ ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.రాజకీయాల్లోకి వచ్చే ప్రతి ఒక్కరికీ బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఒక పాఠమని, ఆయనది నిరంతరం ప్రగతిశీలమైన పంథా అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం జీవితం ద్వారా చెప్పడం కంటే, చేతల ద్వారానే సందేశం ఇచ్చారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంటేరియన్ గా, కేంద్ర మంత్రిగా, ఉప రాష్ట్రపతి గా విశిష్ట సేవలు అందించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి విద్యతోనే సాధ్యమవుతుందని



అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఇచ్చిన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని, ఆయన ఆశయ సాధనకు అందరం కలిసికట్టుగా పని చేయాలని, ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అంబెడ్కర్ భవన్ లో జరిగిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొని, డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు. వారు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని, తెచ్చిన సంస్కరణలను గుర్తు చేశారు. వారు చూపిన మార్గంలో నడిచి, వారి ఆశయ సాధన కు కృషిచేయడమే, వారికిచ్చే నివాళి అని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాసు నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎస్సి సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి. జ్యోతి, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్లు కామా ప్రభాకర్, మారేపల్లి వెంకట నారాయణ, అధ్యక్షులు పేర్ల మధు, సంతేటి వీరభద్రం, గౌరవ అధ్యక్షులు జమ్మి వీరబాయి, పడిశాల వెంకన్న, లింగాల రవికుమార్, బచ్చలికూర వెంకటేశ్వర్లు, దాస్ మహరాజ్, తూరుగంటి రాజయ్య, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీ మేసా ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తార్, ఉపాధ్యాయ సంఘ నాయకులు కట్టా శేఖర్, షేక్ రంజాన్, వెంకటరమణ, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కోక్యా తండాలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.

### ముఖ్యఅతిథిగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి.

పాలేరు ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్ )

కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం కోక్యా తండా గ్రామంలో వడిత్య మోహన్--సునీత దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై కొత్త ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబాన్ని



అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం పేదలకు సొంత ఇల్లు కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థంగా అమలు చేస్తోందన్నారు. పేదల సంక్షేమం కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ప్రతి అర్హుడికి సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా అనేక పేద కుటుంబాలు సొంత గృహాన్ని పొందుతూ సంతోషకరమైన జీవితాన్ని ప్రారంభిస్తున్నాయని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, స్థిరత్వానికి ప్రతీక అని పేర్కొంటూ ప్రభుత్వం చేపడుతున్న ఈ గృహ నిర్మాణ పథకం గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సైదానాయక్, నాయకులు సైదులు, ఆంగోతు చందర్, నరేందర్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కొత్తగా గృహప్రవేశం చేసిన కుటుంబాన్ని వారు అభినందించారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి.

### చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ ఎన్నిక.

నిర్మల్ ఏప్రిల్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయబ్ హుస్సేన్ లు ఎన్నికయ్యారు.

కౌన్సిలర్లు.. చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి తమ



చేతులు ఎత్తి మద్దతు తెలియజేశారు.

ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా ఓటు వేశారు.

ఎన్నిక అనంతరం చైర్ పర్సన్ గా అంకం మౌనిక, వైస్ చైర్మన్ గా మహమ్మద్ సోయా హుస్సేన్ లు ప్రమాణ స్వీకారం చేశారు.

అనంతరం అధికారులు వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బందోబస్తు ను జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు ఎస్పీ ఉపేంద్రరెడ్డి లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మాట్, జిల్లా అదన కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, ఆర్డీవో రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ ఏప్రిల్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)


రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ముఖ్యమంత్రి భద్రతా విభాగం అధికారులతో కలిసి ఏర్పాట్లు, భద్రతా చర్యలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రేపటి ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రారంభించనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను సంబంధిత ప్రదేశాల్లో భద్రతా అధికారులకు వివరించారు. అనంతరం ఆలయ ఈవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి, అధికారులకు వారి బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. భద్రతా విభాగం అధికారులు మాట్లాడుతూ, ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వర్తించాలని, పర్యటన సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నిర్మల్ ఏప్రిల్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి




కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత స్వతంత్ర ఉద్యమంలో విశేష సేవలు అందించారని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం ఉప ప్రధానిగా దేశ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దళిత వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి గొప్పదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద్, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, డిఈఓ భోజన్న, పరిశ్రమల జిల్లా మేనేజర్ నరసింహ రెడ్డి, యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఇతర అధికారులు, పలువురు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి

### విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం మెనూ ప్రకారం అందించాలి

### ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షల పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం, ఏప్రిల్ 05(ప్రజా కలం న్యూస్ )

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని, ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.
ఆదివారం ఖమ్మం అర్బన్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, పరిసరాలను తిరుగుతూ, మౌలిక సదుపాయాలు, వంటగది పరిశుభ్రత, ఆహార నాణ్యత, నిల్వ విధానాలు, స్టోర్ రూమ్‌లో ఉన్న బియ్యం, పప్పులు, కూరగాయలు, ఇతర సరుకుల సామగ్రిని తనిఖీ చేసి, రికార్డు రిజిష్టర్ల ను పరిశీలించారు. కామన్ మెనూ ప్రకారం ఆదివారం విద్యార్థులకు అందించుటకు వండుతున్న ఆహారాన్ని బగారా రైస్, మటన్ కూరను పరిశీలించారు. పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా ఇంకుడుగుంతను ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ స్థలంను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.
విద్యార్థులతో నేరుగా ముచ్చటించి పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి, మెస్ కమిటీ వివరాలు అడిగి తెలుసుకుని, కమిటీ సమావేశాలు నియమితంగా నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని , మెనూకు అనుగుణంగా నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని, అధికారులను కలెక్టర్ ఆదేశించారు.
అనంతరం కలెక్టర్ పదవ తరగతి గది సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఇప్పటి వరకు వ్రాసిన పరీక్షల వివరాలను అడిగి వారి చదువు, లక్ష్యాలు, ఆశయాల గురించి తెలుసుకుని, చదువును ఇష్టంతో చదివి భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకొని మీ తల్లిదండ్రులకు, మన జిల్లాకు మంచి పేరు తేవాలని, మరో రెండు ఎగ్జామ్స్ ఏలాంటి భయం, ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువు పై దృష్టి పెట్టి పరీక్షలకు హాజరు కావాలని, ఉన్న మరో రెండు పరీక్షలకు ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మనం చదువు పై నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని, ఈసారి పరీక్షలు నెల రోజుల



పాటు నిర్వహిస్తున్నారని, పరీక్షల మధ్య ఎక్కువ రోజుల సమయం రావడం వలన విద్యార్థులకు మంచి వెసులుబాటు కల్గిందని అన్నారు. విద్యార్థుల కెరీర్‌లో పదవతరగతి, ఇంటర్ ముఖ్యమైన దశలని, ఏకాగ్రతతో సిద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ తెలిపారు.
మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, గొప్ప స్థాయికి చేరుకోవాలని, పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, కొన్ని సందర్భాలలో విఫలం అయిన మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తూ అనుకున్న రంగాలలో మంచి స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ అన్నారు.
మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే, ఎంత శ్రద్ధగా చదువుతున్నా మనేది చాలా ముఖ్యమని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు.
ప్రతి రోజు మంచి నిద్ర ఉండాలని, ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని, బయట ఎక్కువ తిరగవద్దని, మంచినీరు తగినంత త్రాగాలని కలెక్టర్ సూచించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి , జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఖమ్మం అర్బన్ మండల ఎంఈఓ శైలజ లక్ష్మీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో శ్రీ హనుమాన్ ఆలయ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యజ్ఞం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, శ్రీ సీతారాముల కళ్యాణం వంటి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయని గ్రామ సర్పంచ్ కొయ్యల వినోద రాజగౌడ్ తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు భారీ ఎత్తున అన్నదానం నిర్వహించామని తెలిపారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లోని ప్రజల మధ్య ఐక్యతతో పాటు దైవ చింతన పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## క్షతగాత్రురాలికి ఆర్థిక సహాయం అందించిన మున్సిపల్ చైర్మన్

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జిగారి లక్ష్మి అనే మహిళ ఇటీవల వారి బంధువుల ఇంట్లో



శుభకార్యానికి వెళుతూ ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ఆదివారం ఆమె ఇంటికి చేరుకొని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు బాధితురాలికి ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిరాం, కౌన్సిలర్ లు తిరుపతి, దశరథం, నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, రఫిక్, శ్యామ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఎల్లారెడ్డిలో హిందూ సమ్మేళనం...

**- హిందువులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**- హిందూ సమ్మేళనం సమితి ప్రతినిధుల పిలుపు**

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని ముత్యపు రాఘవులు పెంటయ్య కళ్యాణ మండపంలో ఈ నెల 7వ తేదీన సాయంత్రం 5 గంటలకు హిందూ సమ్మేళనం నిర్వహించను న్నట్లు హిందూ సమ్మేళనం సమితి ఎల్లారెడ్డి ఉప మండల ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం సాయంత్రం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమ్మేళనం కార్యక్రమానికి శ్రీ సత్యానంద ఆశ్రమం పూజ్య శ్రీశ్రీశ్రీ అశోక తీర్థ స్వామి, తెలంగాణ ప్రాంత సహ బౌద్ధిక్ ఇందూరు విభాగ ప్రచారక్ నర్రా వెంకట శివ కుమార్, వేద ప్రచారకులు భాగ్యనగర్ జ్యోతి హాజరై హిందూ బంధువులకు మార్గ నిర్దేశం చేస్తారని తెలిపారు. వీరి ప్రవచనం అనంతరం అన్నదానం కూడా ఉంటుందని హిందూ బంధువులు అధిక సంఖ్యలో సకాలంలో చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



# బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన దాడి సదానందం భార్య దాడి కవిత ఇటీవల మరణించడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆదివారం బాల్య మిత్రులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.16,000/- (పదహారు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పడిదల ఆనంద్ రావు, జుట్టుకొండ కర్ణాకర్, అమడగాని రాజు యాదవ్, కరిమిల్ల రాజు, బాల్లె రవి, తోపుచర్ల అనిల్ రావు, గారే రవి, కొంగ రాజు, పోకల కుమార్, అమడగాని రమేష్, నాల్లం రాజు, కరిమిల్ల దేవేందర్ రావు, రాసూరి రాజు, శ్రీరాముల శ్రీనివాస్, మార్గం రవీందర్, వడ్డె దుర్గయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి కష్టకాలంలో కుటుంబానికి తోడుగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా కవిత గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం...

మల్హర్, ఏప్రిల్ 05 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యుల సన్మాన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన కమిటీ చైర్మన్ దన్నపునేని అశోక్ రావు, వైస్ చైర్మన్ కామ బాపు,




బొబ్బిలి నరేష్, ప్రధాన కార్యదర్శి రావుల ఆంజనేయులు, కోశాధికారి రేపాల హరీష్, ప్రచార కార్యదర్శులు చొప్పరి రాజు, బూడిద రాజనమ్మయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.ముందుగా చైర్మన్ కు శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్యవర్గ సభ్యులను కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానిస్తూ శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ.. వేంకటేశ్వర స్వామి కృపతో తమకు దక్కిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తామని, ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అర్చకులు ప్రహ్లాద్ శర్మ ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దేవర్నేని రాజేశ్వరరావు, కేసారపు చంద్రయ్య, రావుల మొగిలి, ముడితనపెల్లి ప్రభాకర్, పైడాకుల మొండయ్య, రాగం ఐలయ్య, పెద్ది మధూకర్, నారమల్ల నవీన్, తాండ్ర మల్లేష్, సింగనవేణి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాసర ఆలయ పునర్నిర్మాణానికి 225 కోట్లు కేటాయించడం హర్షనియం

**-ఒకేసారి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



నిర్మల్ ఏప్రిల్ 05 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

బాసర ఆలయ పునర్నిర్మాణం మాస్టర్ ప్లాన్ కు ప్రభుత్వం 225 కోట్ల నిధులు విడుదల చేస్తున్నట్లు జీవో విడుదల చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతేనని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ప్రభుత్వం జీవో విడుదలచేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో అమ్మవారి ఆలయం శిథిలావస్థకు చేరినప్పటికీ అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర విషయంలో రెండుసార్లు అధికారులతో సమీక్ష నిర్వహించడం, ఒకేసారి 225 కోట్లు నిధుల విడుదల చేయడం పట్ల ఆయనకు నియోజకవర్గ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు చెప్పారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన అమ్మవారి పుణ్యక్షేత్రం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి దృష్టి సారించడాన్ని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారన్నారు. 225 కోట్లతో ఆలయ పునర్నిర్మాణం, రాజ గోపురాల నిర్మాణం, కోనేరు ఆధునికరణ, రోడ్ల విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. ఆలయ మాస్టర్ ప్లాన్ కు 327 కోట్ల నిధులు ఖర్చవుతాయని తనికెళ్ల ఇంటిగ్రేటెడ్ కన్సల్టెన్సీ కంపెనీ అంచనాలు తయారు చేసిందన్నారు. అమ్మవారి క్షేత్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు శంకుస్థాపనకు రావడం, తన మనవడికి అక్షరాజ్యాసం ఇక్కడే చేయించడం ఆనందంగా ఉందన్నారు. గత పాలకులకు కనువిప్పు కలిగేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమానికి పెద్ద మొత్తంలో భక్తులు తరలి రావాల్సిందిగా కోరారు. అనంతరం బైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, సీనియర్ నాయకులు సాంఫ్లీ రమేష్, బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము మాట్లాడుతూ బాసర ఆలయానికి నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. పదేపదే శాసనసభలో ప్రస్తావించడం, ముఖ్యమంత్రిని కలవడంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో గత పది సంవత్సరాల కాలంలో బాసర ఆలయ అభివృద్ధిని పట్టించుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యమన్నారు.

# వాడవాడలా ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

ఎల్లారెడ్డి ఏప్రిల్ 05 ప్రజా కలం ప్రతినిధి : భారతదేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఎల్లారెడ్డి పట్టణంతో పాటు మండల వ్యాప్తంగా ఆయా రాజకీయ పార్టీలతో పాటు కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆజన్మాంతం శ్రమించిన ధీశాలి బాబూ జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. సామాజిక సమానత్వానికి ఆయనే పునాది వేశారన్నారు. ?ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాబుజీ అప్పటి కాలంలో ఉన్న అస్పృశ్యత, వివక్ష వంటి సామాజిక రుగ్మతలను విద్యార్థి దశ నుంచే ధైర్యంగా ఎదుర్కొని జన చైతన్యం తెచ్చిన గొప్ప సంస్కర్త అని వారు గుర్తుచేశారు. కేవలం నిరసన తెలపడమే కాకుండా, అధికారంలోకి వచ్చి వ్యవస్థను మార్చాలని నమ్మిన ఆయన, ఐదు దశాబ్దాల పాటు పార్లమెంటేరియన్ గా చట్టసభల్లో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు.

దేశాభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదు, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా సమాన గౌరవం, అవకాశం లభించడమేనని నమ్మిన బాబుజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కౌన్సిలర్లు సిద్ది శ్రీధర్ గుప్తా, దశరథం, చంద్రయ్య, గఫార్, తిరుపతి, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, నాయకులు ప్రశాంత్ గౌడ్, రఫీక్, విద్యాసాగర్, ఆయా గ్రామాల సర్పంచులు పల్లె నాగరాజు, చాకలి సాయిలు, బోన్ల మైసయ్య, ఉప సర్పంచ్లు వడ్డే నర్సింలు, ఆంధ్రయ్య, మద్దూరి భాగయ్య, వార్డు మెంబర్లు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.









# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు.

( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119 జయంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన వివిధ సంఘ నాయకులు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిన్నపాక శ్రీనివాస్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల కోసం నిలిచి హరిత విప్లవానికి సారధ్యం వహించి అంటరాని వారి అభ్యున్నతి కోసం పోరాడారని, అంటరాని వారి సమానత్వం కోసం తన జీవితాన్ని ధార పోసి స్వాతంత్ర్య సమర యోధుడుగా, సంఘ సంస్కర్తగా బాటలు వేసి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కరణ స్వతంత్ర సమరయోధుడు జీవితం దళిత హక్కుల పరిరక్షణ కోసం సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన సామాంత మూర్తి అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం పోరాడి, అసమానత, కుల వివక్షను పెకిలించాడు. వలస వాదుల బానిస సంకెళ్లు తెంచినాడు. దళిత దీన జనుల శ్రామికుడు నేటి యువతరానికి స్ఫూర్తి సందేశకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీదురు శంకర్, తక్కలపల్లి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్, కుసం రామచంద్రు, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బొట్ల సుధాకర్, సీనియర్ నాయకులు జంగిల్ బాబు, నరుకుడు రవీందర్, జిల్లా కనకయ్య, భానోత్ భాస్కర్, బోట్ల కనకరాజు, బానోత్ వెంకన్న, జంగిలి యాకయ్య, మునిగే కుమార్ స్వామి, చిదురు తిరుపతి, వర్షం కుమారస్వామి, బొట్ల రాజు, బొట్ల మధు, మాజీ ఎంపీపీ వల్లందాస్ రంగయ్య, బొట్ల భాస్కర్, గరువు రాజు, కందికట్ల భాస్కర్, బొట్ల చిన్న వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటేశ్వర్లు, మునిగే శ్రీకాంత్, బర్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపెల్లి ఐలయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బొట్ల బ్రదర్స్.

( వరంగల్/ పర్వతగిరి) ఏప్రిల్ 05, ప్రజాకలం ప్రతినిధి.

పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాజీ గ్రామపంచాయతీ ఎలక్ట్రీషియన్ చిన్నపెల్లి ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన వార్త తెలుసుకొని ఆదివారం వారి నివాసనికి చేరుకొని కీ"శే బొట్ల సాయిలు – లక్ష్మి జ్ఞాపకార్థంతో వారి మనుమల్లు బొట్ల రాజు (కానిస్టేబుల్ ), బొట్ల మధుకర్ (కానిస్టేబుల్ కోర్ట్), గ్రామ అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ బొట్ల సుధాకర్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్పంచ్ కాంటెక్ట్ అభ్యర్థి బొట్ల మధు, ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం, వంట సామాగ్రి అందించారు. చిన్నపెల్లి ఐలయ్య మరణం బాధాకరం అని పర్వతగిరి గ్రామానికి అందించిన సేవలు మరువలేనివని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బొట్ల



కనుకరాజు, బొట్ల భాస్కర్, బొట్ల వెంకటయ్య, బొట్ల యాకరాములు, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, బొట్ల కొమురయ్య (డ్రైవర్), చల్లా రాజు, చిన్నపెల్లి ఎల్లయ్య, చిన్నపెల్లి వెంకన్న, చిన్నపెల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల శాంతి బోధనలు సమాజానికి అవసరం...

**సమాజానికి క్రైస్తవులు మాదిరిగా ఉండాలి...**

**క్రైస్తవులు సన్మార్గంలో నడిచి చూపాలి**

**మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్.**

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఏప్రియల్ 05:

క్రైస్తవుల శాంతి బోధనలు సమాజానికి అవసరమని, ఆ మార్గంలో నడుస్తూ అందరికీ ఆదర్శంగా ఉండాలని మేడువాయి యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ అన్నారు. ఎటపాక మండల వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకలు పాస్టర్ నవీన్ లాజరస్, హెప్సీబ లాజరస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా మేడు వాయిలో ముఖ్య అతిథిగా హాజరైన యోబు ఈస్టర్ సందేశం అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ నవీన్ లాజరస్, యోబు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని యువత పెడ త్రోవ నడుస్తున్నారన్నారు. యేసు చూపిన తగ్గింపు ఆయన్ను నమ్ముకున్న వాళ్ళు చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో నడుచుకోవాలన్నారు. అందరికీ స్ఫూర్తి నింపే విధంగా ఉండాలన్నారు. ఈర్ష్య, అసూయ, ద్వేషం, పగ , పత్రికరాలకు చోటు ఇవ్వకూడదన్నారు. మంచి దారిలో నడుస్తూ అందరిని నడిపించాలన్నారు. అనంతరం చిన్నారులు ఈస్టర్ పాటలకు నృత్యాలు చేశారు. ఇందులో భాగంగా అందరూ సామూహిక భోజనాలు చేశారు. పాస్టర్లు తిమోతి, పీటర్, వోబధ్యా, గిధ్యోను, మేరి, రాజు, జకరయ్య, డాక్టర్ ప్రమీలరాణి తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు తెలుగు దేశం పార్టీ మహిళలు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక, ఏప్రియల్ 05:

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంగా ఎటపాక మండలంలో



గుండాల పంచాయతీ గుండాల గ్రామంలో టిడిపి మండల తెలుగు మహిళా ప్రెసిడెంట్ టేకుమల్ల రూపలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మహిళా సహకారంతో కొవ్వొత్తుల వెలిగించి వారి సంతోషాన్ని వ్యక్తం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటపాక మండలం తెలుగు మహిళా ప్రెసిడెంట్ రూపలక్ష్మి మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధానమంత్రి మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐ టీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు గ్రామ ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండలం తెలుగుదేశం పార్టీ యం ప్రభావతి, దేవి, జి. ప్రభావతి, పీ. సుహాసిని, యం నాగమ్మ, పి. భవాని గుండాల పంచాయతీ మహిళా పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**-రాయపర్తి, ఇల్లందలో విగ్రహాలకు పూలమాలలు సమర్పణ.**

**-కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నివాళులు.**

**-యస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు తుళ్ళ రవి.**

(వరంగల్ /వర్దన్నపేట) మార్చి 05 ప్రజాకలం ప్రతినిది:

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో మరియు ఇల్లంద గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ 118వ జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుళ్ల రవి పాల్గొని మాట్లాడుతూ, సమాజం కోసం, దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. దళితుల హక్కుల కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆయన నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని పేర్కొన్నారు. తన తుది శ్వాస వరకు ప్రజల సేవలో నిమగ్నమైన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దళితుల అభివృద్ధి, విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరారపు నిరంజన్, పులి శ్రీనివాస్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## వర్ధన్నపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

**ప్రతి గ్రామంలో జయంతి ఉత్సవాలు నిర్వహించాలి.**

**-జన్ను రాములు మాదిగ పిలుపు.**

(వరంగల్ /వర్ధన్నపేట) మార్చి 05 ప్రజాకలం ప్రతినిది:

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వర్ధన్నపేట మహనీయుల మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి



తెలంగాణ రాష్ట్ర మాస్ (మాస్ ) అధ్యక్షులు జన్ను రాములు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలను గుర్తుచేసుకుంటూ ప్రతి గ్రామం, మండలం, జిల్లా స్థాయిలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండలం మహనీయుల కమిటీ చైర్మన్ మారపెల్లి ఎల్లయ్య మాదిగ, వైస్ చైర్మన్ కంజర్ల మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగ, ఈరెల్లి శ్రీనివాస్ మాదిగ, వర్ధన్నపేట మండలం ఎంఎస్పీ అధ్యక్షులు ముత్యాల మల్లేశం మాదిగ, ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ, బిర్రు బిక్షపతి మాదిగ, మండల అధికార ప్రతినిధి, కట్ర్యాల గ్రామ శాఖ ఎంఆర్పీఎస్ అధ్యక్షులు ముత్యాల సులేందర్ మాదిగ, ముత్యాల సంజీవ మాదిగ, ఎర్ర ప్రేమ్ మాదిగ రాజ్, కొండేటి సంపత్ మాదిగ, రాజు మాదిగ, తుళ్ల రమేష్ మాదిగ, కొండేటి సురేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు.

## ఘనంగా ఐనవోలు లో బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు

(హన్మకొండ / ఐనవోలు) మార్చి 05, ప్రజాకలం ప్రతినిధి:

అయినవోలు మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.



అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో పలువురు నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. నాయకులు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం సాధించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడవాలి పండరిపూర్ శ్రీ సద్గురు అంబదాస్ మహారాజు

ప్రజా కలం ప్రతినిధి ఏప్రిల్ 05 మర్పల్లి హనుమాన్ మందిరం వద్ద అఖండ హరినామ సప్త మహోత్సవానికి శ్రీ సద్గురు అంబదాస్ మహారాజు పండరీపూర్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు మంచి పరి వాచనాలను నడవడికతో ముందుకు సాగాల ని ప్రతిరోజు దైవచింతలలో



పాల్గొనాలని మతాన్ని కాపాడాలని ఈత బోధన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమము గత వారం రోజులుగా ప్రతిరోజు ప్రతిరోజు కీర్తన భజన కార్యక్రమాలు కాల కీర్తన హరి పాట జరిగింది ఏడు రోజులపాటు ఘనంగా నిర్వహించడం జరిగింది చివరి రోజు గ్రామంలో పురవీధుల గుండా తలతో అలాగే తులసి కుండిలతో గ్రామం మొత్తము ఊరేగింపుగా ఆటపాట లతో భజన కార్యక్రమా లతో జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలులో భక్తులు మహిళలు అందరు పాల్గొన్నారు

# పార్టీ మారిన వారికే ప్రాధాన్యం..!

**- కష్టకాలంలో ఉన్న కార్యకర్తకు మొండి చేయి..**

**- పది ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే మండల అధ్యక్షులా..?**

**- పర్వతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీ అంతర్గత..వర్గ విభేదాలు.**

( వరంగల్/పర్వతగిరి) ఏప్రిల్ 05 ప్రజాకలం ప్రతినిధి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో బిఆర్ఎస్ పార్టీలో విభేదాలు భగ్గుమన్నాయి. సినియర్, జూనియర్, ఎర్రబెల్లి బ్యాచ్, ఆరూరి బ్యాచ్ లుగా ఏర్పడి తమ ఫోటో లు ఫ్లెక్సీలలో లేవని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. మొదటి నుండి పార్టీలో ఉన్న వారి ఫోటోలు కాకుండా ఇటీవల పార్టీలు మారిన వారు రేపు రాబోయే మండల అధ్యక్షుల రేసులో ఉన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే శనివారం మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలో జోరుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే సరైన ప్రోటోకాల్ పాటించకుండా సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో సీనియర్లు మా ఫోటోలు కూడా ఇవ్వచ్చు కదా అని మండల కేంద్రంలో గ్రూప్ రాజకీయాలు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లు ఆరూరి పార్టీలోకి రావడం ఆరురితో వచ్చిన బ్యాచ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం కష్టకాలంలో ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లో బిఆర్ఎస్ జెండాలు మోసిన నాయకులు కార్యకర్తలు వారి బాధను బాహటంగానే వెళ్లబుచ్చుతున్నారు. ఎవరు ఎక్కువ ఫ్లెక్సీలు



కడితే వారికి మండల అధ్యక్ష పదవి దక్కుతుందని చర్చ నడుస్తుందని, పది ఫ్లెక్సీలు కడితే మండల అధ్యక్షుని పదవి కట్టబెడతారా..? మొదటి నుండి పార్టీలో ఉన్న వారి పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు బిఆర్ఎస్ సినియర్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఫ్లెక్సీలో రగడ మండల అధ్యక్షుడి ఎన్నికలో ఎంతవరకు ప్రభావం చూపుతుందో వెచి చూడాలని స్థానికులు అంటున్నారు.

# సంగారెడ్డిలో ఘణంగా బాబు జగ్జీజీవన్ రామ్ జయంతి వేడుకలు.

**-సమాజం లో ప్రతీ ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని కృషి చేసిన నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్.**

**-.టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**

**- సంగారెడ్డి లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్.**

సంగారెడ్డి, ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా కలం):

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండేలా కృషి చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, విద్యార్థులు కృషి చేసి జీవితంలో ఎదగాలని సూచించారు. యువత ఆయన చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నదని, అందుబాటులో ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాబు జగ్జీవన్ రామ్ సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు, యువత ముందుకు సాగాలని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ



పథకాల గురించి అవగాహన కల్పించి జిల్లాలో అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కుల సంఘాల ప్రతినిధులకు సూచించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ సాధకుడని తెలిపారు. దళితుల హక్కుల కోసం నిరంతరం పోరాడి, కేంద్ర మంత్రిగా పలు కీలక బాధ్యతలు నిర్వహించి దేశ అభివృద్ధికి విశేషంగా సేవలందించారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ పని చేస్తోందని తెలిపారు. సమానత్వ సమాజ నిర్మాణానికి ఆయన మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక సారథి కళాకారుల పాటలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, యువత, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్.

**-ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర.**

సంగారెడ్డి, ప్రతినిధి ఏప్రిల్ 05 (ప్రజా కలం):

బాబు జాగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి మోచి సంఘం నాయకులు. స్వాతంత్ర సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు, సంగారెడ్డి, సమగర మోచి సంఘం నాయకులు ఈ సందర్బంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ బాబు జాగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర పోరాటం తో పాటు అట్టడుగు వర్గాల హక్కుల కోసం కృషి చేశారని దేశ నికి కేంద్ర మంత్రి గా ఉప ప్రధాని గా అనేక కీలక సంస్కరణ లు తెచ్చారని అన్నారు. అయన పోరాటం నాయకత్వ స్ఫూర్తి నేటి అనేకమంది బహుజన ఉద్యమ నాయకులకు



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించిన టిపీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకల్లో కాంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మల్లాపూర్ లో ఎర్ర దర్శన్ ఆధ్వర్యంలో బడంగ్పేట్ లో ఎస్సీ సెల్ చైర్మన్ కుమార్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యెల్మెటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్



రెడ్డి ,గట్టు బాలకృష్ణ, పుట్టగల జగన్ , మహేశ్వరం నియోజకవర్గం ఎస్సి సెల్ ప్రెసిడెంట్ క్యారగారి శ్రీధర్, శ్రీను, బొర్ర రవికుమార్ , సుధాకర్, ప్రవీణ్ వరికుప్పల వెంకటేష్,, వంగేటి మధుసూదన్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.





## అంత్యక్రియలకు హాజరై పాడే మోసిన సర్పంచ్ బండి స్వామి..

మల్హర్, ఏప్రిల్ 05 ప్రజాకలం ప్రతినిధి :

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన పోలోజు రాజమౌళి, శేనం రాజేశం ఆదివారం మృతి చెందగ ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న తాడిచెర్ల సర్పంచ్ బండి స్వామి అక్కడికి చేరుకుని బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని స్వయంగా పాడే మోసి మానవత్వం చాటుకున్నారు. ఈ అంత్యక్రియల్లో వార్డు సభ్యులు ఇందారపు సారయ్య, నాయకులు గుమ్మడి రవి, తూండ్ల రాజయ్య, ఆకుల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## అరాంఘర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,ఏప్రిల్ 05, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ అరాంఘర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ బుద్వేల్ చౌరస్తాలో



స్వతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారత వానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు భారతదేశానికి అఖండ భారత వారికి విశేష సేవలు అందించారని అన్నారు. మహానుభావుడి పరిశుద్ధాంతాలను ఆషాలని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డివిజన్లోని ముఖ్య నాయకులు కార్యకర్తలు బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

మహేశ్వరం,ఏప్రిల్ 05,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ బడంగ్ పేట్ డివిజన్ లలో స్వాతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సిం హారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు



వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి అందరికీ ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బలింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, నిరుడు శ్రీరాములు, పగడాల ఉమేష్, బొల్లపల్లి కుమార్, మేకల సంజీవ, సూర్ణగంటి విజయ్, బీజే ఆర్ యూత్ బాలాపూర్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరితనం & వృద్ధాప్యం కారణంగా జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య..

ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 05 (ప్రజా కలం ప్రతినిధి)

ఇబ్రహీంపట్నం మండలం లోని యామాపూర్ గ్రామానికి చెందిన జంబుక ఆశన్న ం/శీ గంగారం. వయస్సు :78 సం.లు,కులం ఎస్సీ మాల అనునతను గత కొంతకాలంగా గ్రామ సుంకరీ పని చేసి 2025 జూలై నెలలో రిటైర్డ్ అయి అప్పటినుండి ఇంటి వద్ద ఒక్కడే ఉంటున్నాడు, మృతుడి భార్య 20 సంవత్సరాల క్రితమే మరణించగా మృతుడికి ముగ్గురు కుమారులు కలరు, రిటైర్డ్ అయి ఇంటి వద్ద ఉన్నప్పటి నుండి ఒంటరిగా బాధపడుతూ మరియు వయసు పైబడిన కారణంగా జీవితం పై విరక్తి చెంది ఈరోజు తేదీ 5. 4.2026 రోజున ఉదయం అందాద 4 గంటల సమయంలో అతని ఇంటి ముందు గల రేకుల షెడ్డు కి తాడుతో ఊరు పెట్టుకొని మరణించినాడని మృతుడి చిన్న కోడలు.జంబుక మమత w/o సుధాకర్,40 సం.లు అనునావే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. ఇబ్రహీంపట్నం.ఎస్ఐ.జి.నవీన్ కుమార్ తెలిపారు



## బాబు జగ్జీవన్ రామ్ కు నివాళి

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి ఏప్రింట్ 05 (ప్రజాకలం) పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ

మహేశ్వరం, ఏప్రిల్ 05, (ప్రజా కలం)

మహేశ్వరం మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా మాజీ అధికార ప్రతినిధి బక్కని రవి మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలు అందించి ఈరోజు దళిత పీడత వర్గాలకు



వెన్న అంటూ ఉండి ఉప ప్రధానిగా తన జీవితాన్ని అంకితం చేస్తూ జాతికి రిజర్వేషన్లు సాధించడం జరిగింది. అని ఉన్నాయని వారు గుర్తు చేసుకోవడం జరిగింది ఆయనను కొనియాడారు ఆ మహానీయుల రిజర్వేషన్ ఫలాలు ఈరోజు వరకు మాకు ద్రాక్షగా ఉన్నాయని గుర్తు చేసుకోవడం జరిగింది హక్కుల కోసం బిచ్చమెత్తకు పోరాడి సాధించని తన జాతికి సూచించడం గర్వకారణం ఈ దేశానికి మిలిటరీగా కూడా సేవలందించిన సందర్భాలు రక్షణ శాఖ మంత్రిగా పనిచేయడం జరిగింది ఎన్నో పదవులు అనుభవించిన బాబు జగ్జీవన్ రామ్ ఆయన 30 ఏళ్లకు పైగాలకు పైగా రక్షణ శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా మొట్టమొదటి కార్మిక మంత్రిగా మంత్రిగా హరిత విప్లవం సృష్టించిన మహానీయుడని ఆయన అందించిన మరెన్నో సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గణేష్ మాదిగ, మండల్ ప్రధాన కార్యదర్శి నడి కూడా అర్జున్ మాదిగ, కిరణ్ కుమార్ మాదిగ,ఆదిరాల స్వామి మాదిగ, ఆశపల్లి శంకరయ్య మాదిగ, బక్కని సుమన్ మాదిగ, ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న హత్య కేసు నిందితుడు అరెస్ట్

వేములవాడ, ఏప్రిల్ 05: వేములవాడ పట్టణంలో 2011లో జరిగిన హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడు కొండపల్లి బుచ్చయ్యను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. వేములవాడలో 2011లో కొండపల్లి జమునను ఆమె భర్త బుచ్చయ్య దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ పూర్తి చేసి కోర్టు శిక్ష విధించినప్పటికీ, నిందితుడు చాలా కాలంగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు.ఈ నేపథ్యంలో న్యాయస్థానం అతనిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రత్యేక బృందంగా పనిచేసిన పోలీసులు నిందితుడి కదలికలను గమనిస్తూ, ప్రజ్ఞాపూర్ వద్ద ఎస్సై రామ్మోహన్, కానిస్టేబుళ్లు గోపాల్, ఇమ్రాన్ కలిసి అతడిని పట్టుకున్నారు.అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించింది. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందిని సీఐ వీరప్రసాద్ అభినందించారు.




## దళిత వర్గానికి హక్కులు కల్పించిన పోరాటాల ధీరుడు జగ్జీవన్ రావు

### బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి నివాళులు అర్పించిన బాలాపూర్ మండల కార్యదర్శి సిపిఐ పార్టీ ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి



మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

దళిత వర్గానికి హక్కులు కల్పించిన పోరాటాల ధీరుడు జగ్జీవన్ రావు అని బాలాపూర్ మండల కార్యదర్శి సిపిఐ పార్టీ ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా బాలాపూర్ మండలంలో గల ఆ మహానేత విగ్రహానికి పూలమాలతో సత్కరించి వారు దేశానికి చేసిన సేవలు ముఖ్యంగా పేదవానికి దళిత వర్గానికి హక్కులు కల్పించిన పోరాటాల ధీరుడు ఆయన దేశానికి ఉప ప్రధానిగా కొనసాగుతూ రక్షక మంత్రిగా కార్మిక మంత్రిగా ఎన్నో పదవులు ఆయన చేసిన పేదవాని కోసం ఏదైనా సాధించాలి అన్న సంకల్పంతో పేదవాడు ఎప్పుడు పేదవాడుగా ఉండకుండా పేదవాడు అన్ని వర్గాలలో ముందుకు రావాలని ఆశించి పేదవాని కోసం ఎన్నో పోరాటాలు చేసి స్వతంత్ర సమరయోధుడిగా అతడు ముందుండి దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన త్యాగధనులు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కొరకు అన్ని వర్గాలవార్లు పాటుపడాలని బిచ్చమెస్తే వచ్చే ఫలితం మనకు అవసరం లేదు పోరాడి సాధించుకున్నది మనది అని నికాసుగా చెప్పిన యోధుడు ధీరుడు మన డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఈరోజు పేదవాడు ముందుకొచ్చి నిలబడి మాట్లాడుతున్నాడు అంటే అది ఆ మహానీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు మనకు కల్పించిన రిజర్వేషన్ నిరుపేద కుటుంబంలో జన్మించి పేదవాడే నాకు దేవుడు అని నమ్మి ఎన్నో పోరాటాలు చేసిన ధైర్యశాలి ఈ దేశంలో అంటరాని వారు పేదవారు ఉండకూడదని ఎన్నో దేశంలో మార్పులు తీసుకొచ్చిన మహనీయుడు అలాంటి మహనీయుని మనం స్మరించుకుంటున్నామంటే మనము ఎంతో గర్వపడాలి ఆయన పేదవాని కోసం నిరంతరం పోరాడిన ఉక్కుమనిషి అని బాలాపూర్ మండల కార్యదర్శి సిపిఐ పార్టీ ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.

## ముదిరాజు ఉద్యోగస్తులకు బీసీ (డి) నుండి బీసీ (ఏ) కి రిజర్వేషన్ కల్పించాలి

### వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

### తెలంగాణ ముదిరాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్



మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

తెలంగాణ ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగాల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తుక్కుగూడ ముదిరాజ్ భవన్ లో సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్రం, జిల్లా నలుమూలలనుండి వివిధ శాఖలనుండి ముదిరాజు ఉద్యోగస్తులు హాజరు అయ్యి బీసీ (డి) నుండి బీసీ (ఏ) కి రిజర్వేషన్ కల్పించాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో ముదిరాజ్ లకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించి, సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాయిళ్ళ ధనరాజ్ ముదిరాజ్, రాష్ట్ర కోశాధికారి రాజమోని మహేశ్వర్ ముదిరాజ్,రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ ఎడ్ల వెంకటేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాములు ముదిరాజ్, జిల్లా కోశాధికారి సప్పిడి మహేష్ ముదిరాజ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సన్నిల బాలకృష్ణ ముదిరాజ్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ కాల్వ విష్ణు వర్ధన్ ముదిరాజ్, తెలంగాణ గురుకుల టీచర్స్ అసోసియేషన్ ( టీజీటీఏ) ప్రెసిడెంట్ డా. కొర్వి బాలకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజమోణి రాజు ముదిరాజ్,తుక్కుగూడ మచ్చ సహకార సంఘం చైర్మన్ కుక్కల కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.ముదిరాజ్ ఉద్యోగులు ఐక్యంగా పనిచేసి అన్ని రాజకీయ పార్టీల నుండి ముదిరాజులకు సరయిన సీట్లు సాధించే దిశగా పనిచేయాలనీ కోరారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, దేశ గతిని మార్చిన గొప్ప బాబు జగ్జీవన్ రామ్-ముద్దం నర్సింహా యాదవ్

కంటోన్మెంట్ :ఏప్రిల్ 05:ప్రజాకలం ప్రతినిధి

భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, బాబుజీగా సుపరిచితులైన బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఓల్డ్ బోయిన్పల్లిలో అత్యంత ఘనంగా నిర్వహించారు. సర్కిల్-3 పరిధిలోని 262వ డివిజన్, ఓల్డ్ బోయిన్పల్లి లాస్ట్ బస్ స్టాప్ సమీపంలో ఉన్న జీహెచ్ఎంసీ (+నవీజ) కార్యాలయం వద్ద గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసిఘన నివాళుల ర్పించారు.?ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, దేశ గతిని మార్చిన గొప్ప నాయకుడిగా బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని కొనియాడారు.దేశ స్వతంత్ర సంగ్రామం లోనూ,ఆపై దేశ నిర్మాణంలోనూ ఆయన పోషించిన పాత్ర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో 262వ డివిజన్ (ఓల్డ్ బోయిన్పల్లి)



మరియు 264వ డివిజన్ (అస్మత్ పేట) బాబు జగ్జీవన్ రామ్ కమిటీ సభ్యులుగడ్డం నర్సింగ్ రావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బుర్రీ యాదగిరి, కుమ్మరి దేవేందర్, గుండెల్లో జగదీష్ బాబు, ఎన్. బాల్ నరసింహ, శివ, శ్యాంసుందర్, ప్రదీప్ కుమార్,?బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ హరినాథ్, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, కోమటి బాలరాజ్, కుమ్మరి బాలరాజ్, పోచయ్య, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మక్కల మహేష్, వెంకటేష్, నాగేష్, షర్ఫు సోఫీ తదితరులు పాల్గొన్నారు.

## సర్వమతాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యం ఎమ్మెల్యే జిఎంఆర్

### 36 లక్షల రూపాయలతో గుమ్మటాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన



పటాన్ చేరు ఏప్రిల్ 05 (ప్రజా కలం) ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సర్వ మతాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడ మహిపాల్ రెడ్డి అన్నారు ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చారిత్రక గుమ్మటాల పరిరక్షణ కోసం 36 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పురాతన దేవాలయాలు, మసీదుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సొంత నిధులతో రెండు వందలకు పైగా దేవాలయాలు మసీదులు, చర్చిలు నిర్మించడంతోపాటు ప్రతి ఒక్కరిలో పరమతసహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ . ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీ రాజ్, లియాకత్ అలీ,బాబా సెట్, అజ్మత్, వాజిద్ అలీ, హమీద్, ఆషమ్, ఇర్షాద్, ఇమ్రాన్, మొయిన్, చందు, శ్రీ రాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.






## సరస్వతి నోరు విప్పితే ఆ అవినీతి బడా నాయకుడు ఎవరో తెలుస్తుంది

### ప్రజల సొమ్మును దోపిడీ చేసిన వారిని వదిలిపెట్టొద్దు

### బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

సరస్వతి నోరు విప్పితే ఆ అవినీతి బడా నాయకుడు ఎవరో తెలుస్తుందని బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్-16లో బయటపడిన భారీ అవినీతి కుంభకోణంలో భాగంగా పదిమంది అధికారుల సస్పెన్షన్ జరగడం ఈ వ్యవహారం ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తోంది. అయితే ఈ అవినీతి వెనుక ఒక ప్రభావశీల రాజకీయ నాయకుడు ఉండి, అధికారులను బెదిరిస్తూ, తప్పుదోవ పట్టిస్తూ బడంగ్‌పేట్ ప్రజల కష్టార్జిత ధనాన్ని దోచుకున్నాడనే ఆరోపణలు మరింత కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈరోజు బడంగ్‌పేట్ భారతీయ జనతా పార్టీ 61వ డివిజన్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం ఘాటుగా నిర్వహించబడింది. ప్లకార్డులు పట్టుకుని "సరస్వతి వెంటనే నోరు విప్పాలి", "సస్పెండ్ అయిన అధికారులు నిజాలు బయటపెట్టాలి", "అసలు సూత్రధారుల పేర్లు వెల్లడించాలి" అంటూ బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో ఒక అవినీతి రాజకీయ నాయకుడు అధికారులను బ్లాక్‌మెయిల్ చేస్తూ, వారిని అడ్డంగా ఉపయోగించుకుని ప్రజల సొమ్మును దోచుకున్నాడని తీవ్ర ఆరోపణలు చేస్తూ, ఆ నాయకుడి పేరు వెంటనే బయట పెట్టాలని సస్పెండ్ అయిన అధికారులు డీసీ సరస్వతి ని బీజేపీ డిమాండ్ చేసింది. ఈ అంశంపై బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఘాటుగా స్పందిస్తూ, "ఇది చిన్న విషయం కాదు -- ప్రజల డబ్బును కొల్లగొట్టిన దోపిడీ. ఇందులో ఉన్న పెద్దలెవ్వరైనా బయటకు రావాల్సిందే. నిజాలు దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తే బీజేపీ మరింత పోరాడుతుంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, జగదీశ్వర్, రాజు, దేశపాక జగన్, సైదులు, రాహుల్,ముదిగొండ కిషన్, నరేష్, బంగారు సురేష్, బాపనయ్య నవారు రోహిత్ రెడ్డి, బంగారు రాజ్ కుమార్, సాహిల్, పద్మజ,మల్లేష్, సతీష్ నంద,భరత్ ముదిరాజ్,రామాచారి కళ్లెం మురళీధర్ రెడ్డి, ఎన్నో యాదిరెడ్డి, శ్రీనివాస్ చారి, శ్రీకాంత్ గౌడ్,నవీన్ యశ్వంత్,నరసింహ, పాశం శివ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

కలెక్టరేట్ మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్లోని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు కార్మిక, వ్యవసాయ, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల జీవితాలతో చెలగాటం

## ఆడుతున్న రైస్ మిల్ యాజమాన్యం

- కాలుష్య కోరల్లో కోళ్లపడకల్, గాంధీ నగర్ తండా, దిల్వర్ గూడ
- సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న పొగ కాలుష్యం
- ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్ యాజమాన్యం
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వ అధికారులు
- పొగతో ముసురుతున్న గ్రామాలు



మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

మహేశ్వరం మండల పరిధిలోని కోళ్లపడకల్, గాంధీ నగర్ తండా, దిల్వర్ గూడ గ్రామాల సరిహద్దులో ఉన్న సాయిమహాలక్ష్మి రైస్ మిల్ నుండి వెలువడుతున్న దట్టమైన పొగ కారణంగా పరిసర ప్రాంతాలు కాలుష్యంతో నిండిపోతున్నాయి. రైస్ మిల్‌లోని బాయిలర్ నుంచి నిరంతరం వెలువడుతున్న పొగ గ్రామాలపై కమ్ముకొని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రైస్ మిల్ యజమానియం పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య సమస్యల పెరుగుదల

కాలుష్య ప్రభావంతో గ్రామాల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, కళ్ల మంట, చర్మ సమస్యలు ఎక్కువవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.

పంటలపై తీవ్ర ప్రభావం

రైస్ మిల్ నుండి వచ్చే పొగ సమీపంలోని పంట పొలాలపై పడుతూ పంటలను దెబ్బతీస్తోంది. పచ్చని పంటలు ఎండిపోతూ రైతులకు నష్టం కలుగుతోందని రైతులు వాపోతున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడింది.

చర్యలు తీసుకోని అధికారులు

ఇంతటి సమస్య ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోకపోవడం బాధాకరమని వారు అంటున్నారు.

కాలుష్య చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి

పర్యావరణ పరిరక్షణ చట్టాలు, గాలి కాలుష్య నియంత్రణ నిబంధనలు (ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ యాక్ట్) ప్రకారం పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పరికరాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి.

ఈ నిబంధనలు ఉల్లంఘించిన రైస్ మిల్‌పై కాలుష్య నియంత్రణ మండలి (పి సి బి) అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, అవసరమైతే రైస్ మిల్‌ను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

ధర్నా హెచ్చరిక

తక్షణ చర్యలు తీసుకోకపోతే రైస్ మిల్ ముందు భారీ స్థాయిలో ధర్నా చేపడతామని మూడు గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మహేశ్వరం ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై లేదా?

### మహేశ్వరం నియోజకవర్గ ప్రజల పక్షాన రాఘవేందర్ రెడ్డి సూటి ప్రశ్నలు

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

మహేశ్వరం ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత ఎమ్మెల్యే పై లేదా? అని బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ ?మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యల పట్ల మీ వైఖరిని నిలదీస్తూ ఈ క్రింది అంశాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను

ప్రజాధనం – భారీ జీతాలు

ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక ఎమ్మెల్యేగా మీరు నెలకు సుమారుగా 3 లక్షల రూపాయల జీతం పొందుతున్నారు. గత రెండు సంవత్సరాల రెండు నెలల కాలంలో మీరు సుమారు 75,75,005 రూపాయలను ప్రభుత్వ ఖజానా నుండి, అంటే సామాన్య ప్రజలు కట్టిన పన్నుల రూపంలో జీతంగా తీసుకున్నారు. ఇంత భారీ మొత్తం ప్రజల సొమ్మును తీసుకుంటున్నప్పుడు, మహేశ్వరం నియోజకవర్గ ప్రజల కష్టాలను తీర్చాల్సిన బాధ్యత మీపై లేదా?

అసెంబ్లీలో నియోజకవర్గ గొంతుక ఎక్కడ?:

మహేశ్వరం నియోజకవర్గంలో ఎన్నో పెండింగ్ సమస్యలు ఉన్నాయి. కానీ, ప్రజల పక్షాన నిలబడి ఒక్కరోజైనా అసెంబ్లీలో ఈ సమస్యల గురించి గళమెత్తారా? ప్రజల కష్టాల కంటే మీకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమా అని నియోజకవర్గ ప్రజలు అడుగుతున్నారు.

మౌలిక సదుపాయాల వైఫల్యం:

నియోజకవర్గంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి, డ్రైనేజీ వ్యవస్థ అతుకుల బొంతలా మారింది. కనీసం దోమల నియంత్రణ కోసం ఫాగింగ్ చేయించడం, లార్వా స్ప్రే చేయించడం వంటి చిన్న పనులను కూడా పర్యవేక్షించలేని స్థితిలో మీరు ఉన్నారా? వీటికి కూడా ముఖ్యమంత్రి లేదా ప్రధాని రావాలా? స్థానిక ఎమ్మెల్యేగా మీ పాత్ర ఏమిటి?

బాధ్యతారాహిత్యంపై నిలదీత:

ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నది తమ సమస్యలను పరిష్కరిస్తారని, కానీ మీరు మాత్రం కేవలం పదవులను, జీతాలను అనుభవిస్తూ ప్రజలను గాలికొదిలేశారు. ఒక్క దోమల సమస్యను కూడా పరిష్కరించలేని వారు, నియోజకవర్గ అభివృద్ధిని ఏం చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమ్మా సభితమ్మ మీరు డ్రా చేస్తున్న ప్రతి పైసా ప్రజల చెమట చుక్కల ఫలితం. ఇప్పటికైనా నియోజకవర్గ సమస్యల మీద దృష్టి సారించి, ప్రజలకు సమాధానం చెప్పండి. లేదంటే వచ్చే రోజుల్లో మహేశ్వరం నియోజకవర్గ ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని రాఘవేందర్ రెడ్డి అన్నారు.

## కస్టమైస్ డ్రెస్ మోజర్ ఫ్యాషన్ ప్రత్యేకం-ఫణి రెడ్డి

### కొంపల్లిలో తొలి స్టోర్ ప్రారంభించిన ఈటల క్షమిత,డాక్టర్ భావన



సుచిత్ర: ఏప్రిల్ 5: ప్రజాకలం ప్రతినిధి

భూమి నుంచి ఆకాశం వరకు ఎత్తు ఎంత ఉందో ఫ్యాషన్ లో అన్ని విధాలుగా ఉన్నాయని మోజెర్ ఫ్యాషన్ స్టోర్ వ్యవస్థాపకురాలు పణి రెడ్డి తెలిపారు.మహిళలు, పురుషులు పిల్లల కోసం ప్రత్యేకమైన ఫ్యాషన్ కలెక్షన్లను అందిస్తోన్న మోజర్ నూతన ఫ్లాగ్‌షిప్ స్టోర్ ను సుచిత్రలో ఏర్పాటు చేయగా జె.హెచ్. గ్రూప్ ఫౌండర్ ఈటల క్షమిత, డాక్టర్ భావన నల్లపు ముఖ్య అతిథులుగా హాజరై స్టోర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల క్షమిత మాట్లాడుతూ..వినియోగదారుల అభిరుచులకు అను గుణంగా, వారికి కావలసిన రీతిలో దుస్తులను డిజైన్ చేసి అందించడమే మోజర్ ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఫ్యాషన్ గా ఉండేందుకు మహిళలు ఎప్పుడుఆశగా ఉంటారని డాక్టర్ భావన తెలిపారు. ఫణి రెడ్డి రూపొందించిన వస్త్రాలు ప్రతి ఒక్కరికి నచ్చుతాయని స్పష్టం చేశారు.గత కొద్దీ రోజులుగా ఫణి రెడ్డితో ఉన్న అనుబంధం తాను రూపొందించిన దుస్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయని వెల్లడించారు.అనంతరం సంస్థ వ్యవస్థాపకురాలు ఫణి రెడ్డి మాట్లాడుతూ.. 2022లో చిన్నగా ప్రారంభమైన మోజర్, గత మూడేళ్లుగా ఎన్నో ఒడిదొడుకులను అధిగమించి నేడు ఈ స్థాయికి చేరుకోవడం సంతోషంగా ఉందన్నారు. మోజర్ అంటే స్పానిష్ భాషలో మహిళ అని అర్థం. భర్త రవి రెడ్డి అమ్మమ్మ ప్రోత్సహించడంతో ఫ్యాషన్ కోర్స్ పూర్తి చేసి తాజాగా వ్యాపార రంగంలోకి అడుగుపెట్టినట్లు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో మరిన్ని ఫ్రాం చైజీలను ఏర్పాటు చేస్తాం అని ఆమె వివరించారు.మొత్తం కుటుంబానికి కావాల్సిన నాణ్యమైన, ట్రెండీ ఫ్యాషన్‌ను ఒకే చోట అందించడమే తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి, ప్రమోటర్ స్నేహ కోటగిరి, బంధుమిత్రులు, ఫ్యాషన్ ప్రియులు తదితరులు పాల్గొన్నారు.




## అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- కాంగ్రెస్ హయాంలో పారదర్శక పాలనకే పెద్దపీట
- 10ఏళ్ల బి ఆర్ ఎస్ పాలనలో జరిగిన కుంభకోణాలపై విచారణ
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

మహేశ్వరం, ఏప్రిల్ 05,(ప్రజా కలం)



బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట డి సి కార్యాలయంలో జరిగిన బిల్లుల కుంభకోణంలో కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరిపి 10 మంది అధికారులను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా అవినీతి జరిగినా అధికారులు సహా సంబంధిత వ్యక్తులు, కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో అధికారులపై ఒత్తిడి చేసి నాయకులు అవినీతికి పాల్పడ్డారని ఆ పాపం అధికారులకు అంటుకుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఎక్కడా లంచం లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు పనులు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని లక్ష్మారెడ్డి చెప్పారు. కాంగ్రెస్ అందిస్తున్న సంక్షేమ పథకాలు, సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి సహా అన్నింటినీ నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని కిచ్చెన్న తెలిపారు.

# బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలి

## మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జగ్జీవన్ రావ్ జయంతి

## ఉత్సవాల కార్యక్రమంలో దళిత సంఘం నాయకుల డిమాండ్



**మల్కాజిగిరి,ఏప్రిల్05(ప్రజా కలం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మల్కాజిగిరి చింతల్ బస్తీలోని మహనీయుల విగ్రహాల వద్ద ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆహ్వాన కమిటీ వారుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ పైజల్ హైమద్,అతిథులుగా మల్కాజిగిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్,ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎంఎస్ పి అధ్యక్షులు రామచంద్ర మాదిగ,వివిధ కుల సంఘాల నాయకులు లు హాజరయ్యారు.ముందుగా మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నారు. అనంతరం కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ పథకాల ద్వారా అర్హులైన వారికి సంక్షేమ పథకాల పత్రాలను అందజేశారు. సందర్భంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రలను తెలుసుకోవడం కోసం వర్ధంతులు జయంతులను నిర్వహిస్తారని ఒక రోజు పూలమాల వేసిన మర్చిపోకూడదని వారి యొక్క స్ఫూర్తిని తెలుసుకొని ముందుకు సాగాలన్నారు.అంబేద్కర్ గాని బాబు జగ్జీవన్ రామ్ కానీ ఒక కులానికి ఒక మతానికో చెందిన వారు కారని అందరి ప్రజల కోసం అందరి బాగోగుల కోసం పాటుపడ్డ మహా నాయకులని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం ద్వారా చేకూరుతుందో దానిని అందించడానికి ముందుంటామని,పిల్లల చదువులకు విదేశీ విద్య లాంటి ఆర్థిక సహకారానికి ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో కుల సంఘాలు చేసిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు.ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో ద్వారా సమాజంలో ఉన్న అట్టడుగు వర్గాలకు పథకాలను అందించినప్పుడు ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నిధులు రానప్పుడు ప్రభుత్వాలను నిలదీయాల్సిన అవసరం ప్రజాసంఘాలపైన కుల సంఘాల పైన కూడా ఉందని గుర్తు చేశారు.నియోజకవర్గ అభివృద్ధి విషయంలో సీఎం వరకు వెళ్లి నిధులు తీసుకు వస్తున్నానని ఎస్సీ,ఎస్టీ ప్రజలు వారి వారి పిల్లలను చదివించడానికి కావాల్సిన పథకాలను వినియోగించుకోవాలన్నారు.విదేశీ విద్య లాంటి వాటిని కూడా వినియోగించుకొని చదువుకోవాలని సూచించారు.ఎవరైనా అధికారులు దళితుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే వారిపై అట్రాసిటీ కేసు కూడా పెట్టడానికి దళిత సంఘాలు ముందుకు రావాలని తెలిపారు.అందరి అభివృద్ధిని కోరే నాయకుడుగా ముందుంటానని వారు చెప్పారు.ఎమ్మార్పీస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ మూడు నాలుగు దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో పార్లమెంటు సభ్యుడిగా ఉండి ప్రజలకు సేవ చేసిన బాబు జగ్జీవన్ రామ్ కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. దళితులు పండుగలా నిర్వహించుకునే మహనీయుల జయంతులప్పుడు జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లాలో ఉన్నటువంటి ఎమ్మెల్యేలు,కలెక్టర్ అధికారులు ఈ కార్యక్రమానికి రాకపోవడం చాలా బాధాకరమని ఇలానే మరొకసారి జరిగితే ఈ అంశాలను ముఖ్యమంత్రి స్థాయి వరకు తీసుకువెళ్తామని హెచ్చరించారు.ఎవరైతే మహనీయులను గౌరవించి దళిత వర్గాల సమస్యలను వినడానికి మహనీయుల కార్యక్రమాలకు హాజరవుతారో వారిని మా జాతులు గౌరవిస్తాయని మహనీయులను గౌరవించని నాయకులను దళిత జాతులు కూడా పక్కన పెడతాయని గుర్తుంచుకోవాలని కార్యక్రమాన్నికి రాకున్నా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులకు చురకలాంటించారు.కేశపాగ రామచందర్ ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు ఎం ఎస్ పి జిల్లా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మహనీయుల జయంతులను ప్రతి జిల్లా లో అధికారులకు నిర్వహించాలంటే ముందుగా దళిత సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేసుకొని కమిటీ ఏర్పాటు చేసి కార్యక్రమాలను నిర్వహిస్తారని ఈ జిల్లాలో మాత్రం అలా కాకుండా వారి ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారు అని అన్నారు.మల్కాజ్ గిరి గ్రామ స్థాయి నుంచి కార్పొరేషన్ స్థాయి వరకు ఎదిగింది కానీ మల్కాజిగిరిలో మాదిగలకు మానిటరింగ్ కమిటీలో కూడా మాదిగ సామాజిక వర్గానికి చోటు లేదని,విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో అధికారులు రాజకీయ నాయకులు ఈ విషయాలను గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సాహాల నిర్వహణ కమిటీ చైర్మన్ శ్రీరామ్ ఉపేందర్,సంధిగారి నరసింగరావు,కమిటీ సభ్యులతో పాటు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు వినోద్, రవికుమార్,మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్,గ్రంథాలయ చైర్మన్ బంగునూరి శ్రీనివాస్ రెడ్డి,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,ఆర్టీఏ మెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి, డీవీఎంసీ సభ్యులు బిట్ల వెంకటేష్,మాజీ కార్పొరేటర్లు,వివిధ పార్టీ నాయకులు,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు,సిబ్బంది స్థానిక బస్తీవాసులు కాలనీవాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275**, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

### పటాన్చెరులో ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్ చేరు ఏప్రిల్ 05 (ప్రజా కలం) ప్రతినిధి

పటాన్చెరు భారత మాజీ ఉప ప్రధాని, దేశంలో సామాజిక




న్యాయ సాధనకు అవిరళ కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పటాన్చెరు పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహానికి స్థానిక మాజీ ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు

## బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

### మహేశ్వరంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించిన మహేశ్వరం గ్రామ సర్పంచి మునగపాటి నవీన్

మహేశ్వరం,, ఏప్రిల్ 05,(ప్రజా కలం)

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని మహేశ్వరం గ్రామ సర్పంచి మునగపాటి నవీన్ అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో భరత



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మునగపాటి మాట్లాడుతూ మానత్వం కోసం పోరాడిన మహానుభావుడు స్వతంత్ర సమరయోధుడు గా సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావణికి విశేష సేవలు అందించిన మాజీ ఉప్ప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రావు,జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధునికి ఇదే మా నమస్సుమాంజలు మహేశ్వరం ప్రజలు అందరు కలిసి జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మునగపాటి నవీన్,వార్డ్ మెంబర్లు దేవస్థాన చైర్మన్ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు పిఏసిఎస్ డైరెక్టర్లు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఆగమయ్య బిఆర్ఎస్ కాంగ్రెస్ బీజేపీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుడికి ప్రాథమిక చికిత్సఅందించిన ట్రాఫిక్ పోలీసులు సిబ్బందికి ఏసీపీ శంకర్ రాజు అభినందనలు

కంటోన్మెంట్ : ఏప్రిల్ 5:ప్రజాకలం ప్రతినిధి

ఒక వైపు విధులు నిర్వహిస్తూ.. మరో వైపు మానవత్వాన్ని చాటుకున్నారు బేగంపేట ట్రాఫిక్ పోలీసు సిబ్బంది. రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వ్యక్తికి స్పందించి వెంటనే ప్రాథమిక చికిత్స అందించి అండగా నిలిచారు. ఆదివారం ఉదయం సుమారు 9:45 గంటల ప్రాంతంలో బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రూక్ బాండ్ జంక్షన్ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నట్లు సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న వారు, ప్రమాదంలో ఇంద్రేష్ అనే వ్యక్తికి చేయి, కాలు భాగాల్లో తీవ్ర గాయాలైనట్లు గుర్తించారు..రక్తస్రావమవుతున్న బాధితుడికి క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో స్పందించి మానవత్వం చాటుకున్న ముగ్గురు టి. సురేష్, మొబైల్ ఏఆర్పీసీ కె. సురేష్,హెచ్‌జీ సయ్యద్ మియాను ట్రాఫిక్ తిరుమలగిరి డివిజన్ ఏసీపీ జి. శంకర్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా వారికి శాలువా కప్పి సత్కరించారు. ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తూ, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముందుండాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు





పటాన్ చేరు ఏప్రిల్ 05 (ప్రజా కలం) ప్రతినిధి

### మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్.. చిట్కుల్ లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి..

భారతదేశ సామాజిక, రాజకీయ చరిత్రలో అణగారిన వర్గాల గొంతుకను వినిపించిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని, చిట్కుల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ఎదుర్కొని దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబుజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపేందుకు ఆయన పార్లమెంటు లోపల, బయట నిరంతరం శ్రమించారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా, అణగారిన వర్గాలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని వివరించారు. దేశం కరువు కాటకాలతో అలమటిస్తున్న తరుణంలో, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ చూపిన చొరవ అద్వితీయమని మధు ముదిరాజ్ కొనియాడారు. శాస్త్రవేత్తలను ప్రోత్సహించి, ఆధునిక సాగు పద్ధతులను ప్రవేశపెట్టడం ద్వారా దేశాన్ని 'అన్నపూర్ణ'గా మార్చిన ఘనత ఆయనదేనని అన్నారు. హరిత విప్లవం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆయన వేసిన పునాదులే నేడు దేశాన్ని ఆహార భద్రతలో అగ్రగామిగా నిలబెట్టాయని స్పష్టం చేశారు.
బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అణగారిన వర్గాల ఆర్థిక ఎదుగుదల కోసం ఇందిరా గాంధీ హయాం నుండి నేటి వరకు కాంగ్రెస్ అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాల వెనుక బాబుజీ ఆలోచనా విధానం ఉందని ఆయన గుర్తు చేశారు. కుల మతాలకతీతంగా, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేయడమే ఆ మహనీయుడికి మనం ఇచ్చే అసలైన గౌరవమని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..


## గజ్వేల్ లో ఘనంగా హిందూ కుటుంబాల మహా సమ్మేళనం

గజ్వేల్ :05ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

హిందూ సమ్మేళన ఉత్సవ సమితి గజ్వేల్ వారి ఆధ్వర్యంలో గడప లోపల కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో హిందూ సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడానికి గజ్వేల్ లో ఘనంగా హిందూ కుటుంబాల మహాసమ్మేళనం నిర్వహించారు, మహిళలు సాంప్రదాయ దుస్తులతో, భగవద్గీత పారాయణం, కోలాటం ఆటపాటలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి చిన్నారులు, భక్తి పాటలు పాడారు, యువకులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు,హోమం నిర్వహించి, అల్పాహారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు, సామాజిక సమరసత వేదిక నేతలు, ముఖ్య వక్తలు మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణ, కుటుంబ వ్యవస్థ బలోపేతం,సామాజిక సమరసత గురించి వివరించారు, నేటి తరం పిల్లలకు భారతీయ సంస్కృతి విలువలను చాటి చెప్పాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్




ప్రతినిధులు,పెద్ద ఎత్తున హిందూ ఉత్సవ సమితి సభ్యులు, హైందవ సోదరులు, హిందూ సమాజం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు



## డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సమతావాదం ఆదర్శంగా

### దళితాభ్యుదయానికి పునరంకితం అవుదాం !! మహనీయుల జయంతోత్సవాల కమిటి

గజ్వేల్ :05 ఏప్రిల్ 2026 ( ప్రజా కలం ప్రతినిధి )

దళితుల ఆశాజ్యోతి, భారత మాజీ ఉపప్రధాని కీ.శే. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా మహనీయున్ని స్మరించుకుంటూ సమతావాదం ఆదర్శంగా దళితాభ్యుదాయానికి పునరంకితం కావాలని ఆదివారం నాడు నిర్వహించిన జయంతోత్సవం



సందర్భంగా గజ్వేల్ జయంతోత్సవ కమిటి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమం అభ్యున్నతి కోసం కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు,అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలు రూపుమాపేందుకు అలుపెరగని పోరాటాలు చేసిన యోధుడు ఆయన జీవితం తరతరాలకు ఆదర్శనమ న్నారు. సామాజిక న్యాయ సాధకుడు, హరిత విప్లవంలోనూ కీలక భూమిక పోషించిన భారత మాజీ ఉప ప్రధానమంత్రి బహుముఖప్రజ్ఞాశాలి, దళిత బంధువు, దేశం గర్వించే రాజకీయవేత్త, వారిసేవలను సంస్మరించుకుంటూ సమసమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్. చిన్నవయసులోనే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఐదు దశాబ్దాల పాటు ఎన్నో పదవులలో రాణించారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని భారతదేశం 'సమతా దివస్'గా జరుపుకుంటోందన్నారు. ఈ జార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనువాస్,మాజీ ఎమ్ పి టి సి గాలేంక నర్సింలు, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అటుకూరి రాములు,ప్రదాన కార్యదర్శి మస్కూరి కిష్టన్న,పంబాల ఏల్లయ్య,దమ్మని మల్లన్న, సత్యనారయుణ,స్వామి,మున్నె కృష్ణ,జయంతోత్సవ కమిటి చైర్మన్ తుమ్మ శ్రీనువాస్,వైస్ చైర్మన్ మైస రాములు,సమన్వయ కమిటి మెంబర్ లు పొన్నాల కుమార్,దాసరి ఏగొండ స్వామి,చిప్పల యాదగిరి,చందు,నీరుడి స్వామి,బైరం శివకుమార్,బ్యాగరి వేణు,నబ్బని అంజనేయులు,మున్నె కృపానందం,ఏలేశ్వరం మహేశ్,పంగ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దేశానికి బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి,ఏప్రిల్05 ( ప్రజా కలం ప్రతినిధి)

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఐ ఎన్ నగర్ లో బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి బాబు జగ్జీవన్ రావ్ రాజకీయంగా మంత్రిగా కొనసాగుతూ ఎన్నో సేవలను అందించాలని వారి సేవలను గుర్తు చేశారు.నేటితరం వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్,లక్ష్మీ కాంత్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,బి కే శ్రీనివాస్,శంకర్,సతీష్ కుమార్,వైనాల ప్రవీణ్,రామచందర్,రాందాస్ సంతోష్ ముదిరాజ్,శ్రీరామ్ యాదవ్,పి వి సత్యనారాయుణ,వరవేుశ్, ఇస్తారీ,శంకర్,బాల్ రాజ్ యాదవ్,ఆశా,తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు.



సిద్దిపేట ప్రజాకలం ఏప్రిల్ 05. స్వాతంత్ర సమరయోధులు, దళిత బంధువులు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా రాయపోల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ గ్రామ సర్పంచ్ మాసంపల్లి రాజు, ఉషనగాళ్ళ స్వామి, గూని చంద్రం, గూని కుమార్, మాసంపల్లి హిమాజ్టీ, తుడుము ఇంద్రకరణ్, తుడుము ప్రశాంత్, మాసంపల్లి యాదగిరి, గుని మహేందర్, గూని నందు, మాసంపల్లి రాజు, తిరుమలాపూర్ జలంధర్, ఉషనగాళ్ళ ప్రసాద్, కొత్తపల్లి శీను, తుడుం స్వామి, దయ్యాల కర్ణాకర్, చిన్న కరుణాకర్, మాసంపల్లి వేణు, జోగుపాలు తదితరులు పాల్గొన్నారు.

